

కాకినాడ ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 36(బుధవారం)
కనిష్ఠం : 28

బాల తిరుపతి వెళ్లొద్దాం
- నేటి నుంచి అప్పనపల్లి బాలబాలాజీ కల్యాణోత్సవాలు

6

కూటమి ఆధ్వర్యంలో.. విజయోత్సవ సంబరాలు
- ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా జిల్లావ్యాప్తంగా వేడుకలు



తునిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడుతున్న టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు




పెద్దాపురంలో రంగవల్లుల పోటీలను పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు



కాకినాడ రూరల్‌లో ముగ్గుల పోటీ విజేతకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ

కాకినాడ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా జిల్లాలో టీడీపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో సంబరాలు హోరెత్తాయి. పిఠాపురం, కాకినాడ రూరల్, పెద్దాపురం తదితర నియోజకవర్గాల్లో జనసేన ఆధ్వర్యంలో సంక్రాంతి తరహాలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్దాపురంలో జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, కాకినాడ రూరల్‌లో ఎమ్మెల్యే పంతం నానాజీ, పిఠాపురంలో పలువురు నాయకులు విజేతలకు బహుమతులు అందజేశారు. జగ్గంపేటలో జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ప్రత్తిపాడులో టీడీపీ నేతలు, పిఠాపురంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. తునిలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి భారీ బహిరంగ సభ నిర్వహించారు. తుని ఎమ్మెల్యే యనమల దివ్యతోపాటు కూటమి నాయకులు కూడా పాల్గొన్నారు.

'సహకార' రైతులపై ఉక్కు పిడికిలి!



- నిబంధనల పేరిట వడ్డీ రేటు పెంచేలా డీసీసీబీ ప్రణాళిక
- స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ దాటి రుణం పొందితే 11 శాతం వడ్డీ
- పంట రుణాలు మంజూరు చేయాలంటే ఫీల్డ్ విజిట్ తప్పనిసరి
- ఉత్తర్వులు జారీచేసిన డీసీసీబీ సీఈవో
- ఆందోళన చెందుతున్న రైతులు

వ్యవసాయ సాగులో ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు పడుతున్న రైతులపై ఇప్పుడు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కూడా ఉక్కు పిడికిలి బిగించింది. నిబంధనల పేరిట వడ్డీ రేటును పెంచుతూ రైతులపై అధిక భారం మోపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తాల్లో రుణాలు పొందిన రైతుల నుంచి 7 శాతం వడ్డీకి బదులు 11శాతం వడ్డీ రేటును వసూలు చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో గతనెల 30న ఇచ్చిన సర్క్యులర్ ఇప్పుడు రైతుల్లో చర్చనీయాంశమైంది. వడ్డీ రేట్లను పెంచుతూ డీసీసీబీ ఇచ్చిన ఉత్తర్వులపై ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రైతులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా కోట్ల రూపాయలను రుణాల రూపంలో తీసుకుని సొసైటీలను నిలువునా ముంచేయడంలో కొందరు ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల నేతలు కీలక పాత్ర వహించడం వల్ల డీసీసీబీ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంది. దీంతో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిబంధనలు వర్తింపచేయడం ద్వారా 11శాతం వడ్డీని వసూలు చేయాలని డీసీసీబీ సర్క్యులర్‌ను సొసైటీలకు జారీచేసింది. అలాగే పలు నిబంధనలను అమలులోకి తేవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

(అమలాపురం - ఆంధ్రజ్యోతి)

డీసీసీబీ బ్యాంకు పరిధిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 298 సహకార సంఘాలు ఉన్నాయి. వాటిలో అత్యధికంగా కోనసీమ జిల్లాలో 166, తూర్పులో 49, కాకినాడలో 72, అల్లూరి జిల్లాలో 11 సొసైటీలున్నాయి. గతంలో పాలకుల తప్పిదాలు, స్కామ్‌ల వల్ల కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. వీటితోపాటు జిల్లావ్యాప్తంగా ఉన్న సొసైటీల్లో కూడా రుణాల దుర్వినియోగంపై విచారణ కూడా జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో గతనెల 30న డీసీసీబీ ఒక సర్క్యులర్ జారీ చేసింది. 2025-26 సంవత్సరానికి బ్యాంకు ద్వారా సొంత భూములపై స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కంటే అధికంగా పంట రుణాలు మంజూరుచేసిన రుణాల మొత్తానికి (ఏఎస్ఏవో) సంబంధించి ఈ ఉత్తర్వులు జారీచేశారు. వాస్తవానికి సొసైటీల ద్వారా వ్యవసాయదారులకు ఎంసీఎల్ పద్ధతిలో పంట రుణాలను మంజూరు చేస్తున్నారు. ఆప్కాబ్ నుంచి పంట రుణాలు మంజూరుచేసిన మొత్తానికి రాయితీ వడ్డీ రేటుకు రీఫైనాన్స్ చేయడం లేదు. కానీ బ్యాంకు ద్వారా సంఘానికి 5.75శాతం వడ్డీకి పంట రుణాలు మంజూరు చేయడంవల్ల రైతు కేవలం 7 శాతం వడ్డీరేటుకి రుణం మంజూరు చేస్తారు. సకాలంలో రుణం తిరిగి చెల్లించిన రైతులకు 3శాతం వడ్డీ రాయితీ కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. కానీ ఈ వడ్డీ రాయితీ కేంద్రం నుంచి జమకావడం లేదని సమాచారం. సొసైటీల పరిధిలో రైతులకు ఉన్న సొంత భూములై స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కన్నా ఎక్కువ మొత్తంలో పంటరుణాలు మంజూరు చేశారు. సొసైటీలు కంప్యూటరీకరణ పూర్తికావడంతో ఎంసీఎల్ పద్ధతిన రుణాలు మంజూరు చేయడం వల్ల గతంలో సొంత భూమిపై స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కంటే అధిక మొత్తాల్లో రుణాలు పొందినట్టు గుర్తించారు. అలా అధిక మొత్తాల్లో రుణాలు పొందిన వారికి ప్రభుత్వం ఇచ్చే వడ్డీ రాయితీగానీ, పంటల బీమా పథకంగానీ వర్తించదు. ఈ నిబంధనలు అమలు వల్ల ఖాతాదారుల అనుమతితో అడిషనల్ ఎస్ఏవోగా రుణాన్ని మార్పు చేయాల్సి ఉంది. ఆప్కాబ్ నుంచి రాయితీ వడ్డీ రేట్లకు రీఫైనాన్స్ రానందున కొత్త సభ్యులకు పంట రుణాలు మంజూరు చేయాలంటే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కు రుణాన్ని పెంపుదల చేయాలన్నా, ఎడిషనల్ ఎస్ఏవోగా సహకార సంఘాలకు 9.75 వడ్డీ రేటుకు, సంఘం ద్వారా మెంబర్లకు 11 శాతం వడ్డీరేటుకు పంట రుణాలు మంజూరు చేయాలన్నా కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది.

రుణం పొందాలంటే.. సవాలక్ష నిబంధనలు

రుణ ప్రణాళిక అమలులో కచ్చితంగా నిబంధనలు పాటించాలని కాకినాడ డీసీసీబీ బ్యాంకు సీఈవో జారీచేసిన సర్క్యులర్‌లో పేర్కొన్నారు. పంట రుణానికి సంబంధించి ఎడిషనల్ ఎస్ఏవో వడ్డీరేటు 9.75శాతం(సహకార సంఘాలకు), 11శాతం సంఘం ద్వారా సభ్యునికి పీనల్ వడ్డీ 2శాతంగా నిర్ణయించారు. రుణ కాలవ్యవధిని ఏడాదిగా నిర్ణయించారు. వయోపరిమితి 15 నుంచి 65ఏళ్ల కలిగిన రైతులు వ్యక్తిగత రుణ పరిమితిని రూ.3 లక్షలకు పరిమితం చేశారు. షేర్ ధనాన్ని రుణం మొత్తంపై 10 శాతంగా నిర్ణయించారు. ఫిషరీస్ డైరీ ప్రయోజనాలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పెట్టుబడి రుణాలు మంజూరుచేయాలి. రుణాలు మంజూరు చేసేటప్పుడు రైతుల నుంచి సొంత భూమికి సంబంధించి బ్యాంకు ఎస్ఏవో పాలసీలో పొందుపరిచిన అన్ని ముఖ్యపత్రాలతోపాటు ఇ-క్రాప్ సర్టిఫికెట్ తీసుకోవాలి. ఖాతాదారుల మార్ట్‌గేజ్ వివరాలు, డిక్లరేషన్ బాండ్ రిజిస్టర్‌లో పొందుపరిచి భద్రపరచాలి. సొసైటీల పరిధిలో సీఈవో, సూపర్‌వైజర్, రైతు సమక్షంలో ఫీల్డ్ విజిట్ చేసి రైతు పండించే భూములు, పంటలకు సంబంధించి జీపీఎస్ ఫొటోను తీసుకుని ఏఎస్ఏవో ఫైలు నందు ఇతర డాక్యుమెంట్లతో భద్రపరచాలి. షాడో రిజిస్టర్ నిర్వహించాలి. కొత్త సభ్యులకు పంట రుణాలు మంజూరు చేయాలంటే జూన్ నాటికి ఆ సంఘం పరిధిలో 80శాతం పైబడి పంట రుణాలు రికవరీ ఉంటేనే కొత్తరుణాలు మంజూరు చేయాలి. ఇలా డీసీసీబీ విధించిన తాజా ఆంక్షలతో అన్నదాతలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

పెత్తనం అంతే.. పోనివ్వమంతే!

- ప్రభుత్వం మారి ఏడాదైనా కీలక పోస్టుల్లో వైసీపీ సానుకూల అధికారులదే పెత్తనం
- ఐదున్నరేళ్ల నుంచీ ఉమ్మడి, కాకినాడ జిల్లా డ్వామా పీడీగా చక్రం తిప్పుతున్న వెంకటలక్ష్మి
- ఉమ్మడి జిల్లా పీడీగా పేదల ఇళ్ల స్థలాల చదును పనుల్లో భారీగా బొక్కుడు
- రూ.550 కోట్లకుపైగా వైసీపీ నేతలకు అడ్డగోలుగా చెల్లించిన బిల్లుల్లో అక్రమాలు
- విజిలెన్స్ విచారణలో ఇటీవల పీడీ అక్రమాలు నిర్ధారణ.. అయినా చర్యలు నిల్
- ఐదున్నరేళ్ల నుంచీ పీడీ కుర్చీ దిగకుండా, బదిలీయే లేకుండా మళ్లీ పావులు
- అటు ఐదేళ్లు వంగా గీత పీఏగా పనిచేసిన రామ్మోహన్ కలెక్టరేట్ ఏవోగా అక్రమాలు
- నోడల్ జిల్లా ఏవో హోదాలో ఉమ్మడి జిల్లాలో ఉద్యోగులకు ఏజెన్సీ బదిలీల పేరుతో పైరవీలు
- ఉద్యోగులపై కలెక్టర్ల చర్యలు ఉపసంహరించిన కేసుల్లో లక్షల్లో గుంజుడు
- కలెక్టరేట్‌లో ఏ కీలక ఫైలు కదిలినా ఇప్పటికీ వైసీపీ నేతలకు తక్షణమే ఫోన్లు
- పౌర సరఫరాల సంస్థలో అక్రమాలపై విజిలెన్స్ బాధ్యుడిగా చేసినా చర్యలు నిల్



వెంకటలక్ష్మి



రామ్మోహన్

వారిద్దరు కీలక ప్రభుత్వ ఉద్యోగులు.. అంతకుమించి కీలకమైన ఉద్యోగ బాధ్యతల్లో ఉన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వీరు తమ హోదాలను అడ్డంపెట్టుకుని చెలరేగిపోయారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల అక్రమాలకు అడ్డగోలుగా సహకరించారు. అదే సమయంలో వీరూ తలాకొంత నొక్కేశారు.. అయితే ప్రభుత్వం మారిన తర్వాత వీరి పాపం పండినట్టేనని అంతా భావించారు.. తీరా సీన్ రివర్స్ అయింది.. ఒకరేమో ఇప్పటికీ అదే పోస్టులో దర్జాగా కొనసాగుతుండగా.. మరొకరు కీలకమైన ఉద్యోగ స్థానంలో దర్జాగా అన్నీ చక్కబెట్టేస్తున్నారు. తాజాగా బదిలీల సీజన్ మొదలవడంతో వీరిద్దరూ మళ్లీ అవే స్థానాల్లో కొనసాగేందుకు తెగ పావులు కదుపుతున్నారు. వీరిద్దరిపై గతేడాది విజిలెన్స్ కేసులు నమోదవగా, కనీసం చర్యలు కూడా లేకుండా ఉండేలా పైరవీలు చేస్తున్నారు. వారిద్దరే కాకినాడ జిల్లా డ్వామా పీడీ.. కాకినాడ కలెక్టరేట్ ఏవో రామ్మోహన్.

6



సత్యదేవా.. ఏమిటీ వైపరీత్యం?

- అన్నవరం దేవస్థానంలో ఇటీవల వరుస వివాదాలు
- ఆలయ ప్రతిష్ఠ మసకబారే ప్రమాదం
- కొందరు ఉద్యోగుల్లో బాధ్యతారాహిత్యం.. మరికొందరిలో నిర్లక్ష్యం

(ఆంధ్రజ్యోతి-అన్నవరం)

ఏ ఇంట శుభకార్యం జరిగినా ముందుగా గుర్తొచ్చేది అన్నవరం సత్యదేవుడి వ్రతం. ఈ ఆలయం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా నిలిచింది. కానీ ప్రస్తుతం వరుస వివాదాలతో ఆలయ ప్రతిష్ఠ మసకబారే ప్రమాదం పొంచిఉంది. ఈ వివాదాలకు ప్రధాన కారణం కొందరు ఉద్యోగుల్లో బాధ్యతారాహిత్యం, మరికొందరు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడమే కారణం. దీనికితోడు సిబ్బందిని సమన్వయం చేసుకోవడంలో ఉన్నతాధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వైసీపీ హయాంలో మితిమీరిన అవినీతి కనిపించినా వివాదాలు రచ్చకెక్కలేదు. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నతాధికారికి అవినీతి ఆనవాళ్లు లేకపోయినా అనుభవరాహిత్యంతో ఇతర విభాగాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోతున్నారు. ఒక ఏఈఈవో దేవస్థానానికి జమచేయాల్సిన నగదు రూ.98 వేలు సొంతానికి వాడుకున్నాడు. ఇది రుజువుకావడంతో ఆ మొత్తం ఏఈఈవోతో దేవస్థానానికి జమ చేయించారు. ఇక రెండు వర్గాలుగా ఉన్న ఉద్యోగుల్లో ఎవరికి వారు పెత్తనం చెలాయించాలని చూసినా ఎవరికీ అవకాశం దక్కలేదు. ఆలయ వ్యవహారాల్లో ఈవో కుమారుడు పెత్తనం చేయడం అప్పట్లో ఈవో వెన్నంటి ఉండే ఒక సూపరింటెండెంట్ వ్యవహారశైలితో ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగుల్లో కొందరు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ.. మరికొందరు సెలవు పెట్టడంతో వివాదం రాజుకుంది. దీనిపై పరిస్థితిని చక్కదిద్దేందుకు దేవదాయ కమిషనర్ రామచంద్రమోహన్ విచారణ అధికారిగా అడిషనల్ కమిషనర్ చంద్రకుమార్ విచ్చేసి నివేదికను సమర్పించారు. ఇందులో ఈవో అవినీతికి పాల్పడలేదని, సిబ్బందిని సమన్వయం చేసుకోలేకపోయారని పొందుపరిచినట్టు సమాచారం. తదనంతరం భక్తుల సౌకర్యాల కల్పనలో అందుతున్న సేవలపై ప్రభుత్వం చేపట్టిన ఐవీఆర్ఎస్ సర్వేల్లో అన్నవరం దేవస్థానం చివరి స్థానానికి చేరడంతో ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ నెలకొకసారి పర్యటించి పరిస్థితిని చక్కదిద్దారు. నీటి ఎద్దడి సాకుగా చూపించి దేవస్థానంలో మండు వేసవిలో భక్తులకు ఏసీ గదులు కేటాయించకుండా ఈవో తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమైంది. వెంటనే కాకినాడ జిల్లా కలెక్టర్ కలుగజేసుకుని ప్రత్యామ్నాయ మార్గం వెతకాలని.. ఏసీ గదుల కేటాయింపు నిలుపుదల చేయడం సరికాదని సుతిమెత్తగా హెచ్చరించడంతో యథావిధిగా గదుల కేటాయింపు చేపట్టారు. సత్యదేవుడి కల్యాణోత్సవాల సమయంలో పలు ఆర్జిత సేవలను నిలుపుదల చేసిన సమయంలో వైదిక కమిటీ గతంలో నిర్వహించిన చండీ, ప్రత్యంగిర హోమాలను అదనంగా నిలుపుదల చేయడం వివాదాస్పదమైంది. దీంతో శృంగేరీపీఠాధిపతుల సూచనలతో ఏకీభవించి వారి అభిప్రాయం తీసుకోవాలని దానికి అనుగుణంగా నడుచుకోవాలని చైర్మన్ తెలపడంతో సద్దుమణిగింది. దేవస్థానంలో సేవ చేసేందుకు తెలంగాణ నుంచి విచ్చేసిన సేవా బృందంపై ఏఈఈవో దురుసుగా ప్రవర్తించడం తక్షణమే కొండ దిగి వెళ్లిపోవాలని లేకుంటే కేసులు పెడతామని హెచ్చరించడంతో విషయం వివాదాస్పదమైంది. దీంతో సేవకులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఏఈఈవోకు షోకాజు నోటీసు జారీ చేశారు. సత్యదేవుడి దివ్యకల్యాణోత్సవాల్లో శ్రీపుష్పయోగం రోజున తన భార్యపై ఏఈఈవో అసభ్యకరంగా తాకి తోయడంతో నేరుగా ఆ భక్తుడు సీఎంవోకు ఫిర్యాదు చేయడంతో మరో వివాదం తెరమీదకొచ్చింది. దీంతో ఆ ఏఈఈవోను ఆలయ విభాగ బాధ్యతల నుంచి తప్పించి మరో విభాగానికి మార్చారు. రెండురోజుల కిందట సీఆర్వోలో గదులు ఖాళీలున్నా కేటాయించకపోవడంతో భక్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అర్ధరాత్రి ఈవో సీఆర్వో కార్యాలయానికి చేరుకుని భక్తులకు దగ్గరుండి గదులను ఇప్పించారు. దీనికి అక్కడ పనిచేసే కౌంటర్ గుమస్తాల నిర్లక్ష్యం కారణంగా బాధ్యులను చేస్తూ ఇద్దరిని సస్పెండ్ చేశారు.

క్షేత్ర స్థాయిలో తెలుసుకుంటేనే..

ఈవో క్షేత్రస్థాయిలో తిరగకుండా కేవలం సమీక్షలు, సమావేశాలతో పాలన సాగించడంతో ఈ వివాదాలు పెరుగుతున్నాయన్న విమర్శలున్నాయి. సిబ్బంది సైతం బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగుల జీతభత్యాలు, ఉద్యోగ విరమణ తర్వాత పెన్షన్లు అన్నీ.. దేవస్థానం ఖజానా నుంచి చెల్లించాలంటే భక్తుల పట్ల మర్యాదగా మెలగడం ద్వారా స్వామి సన్నిధిలోకి వివిధ రూపాల్లో ఆదాయం పెరుగుతుందని పలువురు సూచిస్తున్నారు.

కొడుకు ఊపిరి ఆపి.. చున్నీతో ఉరేసుకుని..
- కాకినాడలో మహిళ ఆత్మహత్య

7

వాకతిప్పలో చోరీ
- 12 తులాల బంగారు ఆభరణాలు, రూ.1.20 లక్షల నగదు దోచుకెళ్లిన దొంగలు

7

అత్తతో గొడవపడి కోడలు ఆత్మహత్య

7

లారీ ఢీకొని బాలుడి దుర్మరణం

7

తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా డిప్యూటీ సీఎం పవన్

6

రాబోయే నాలుగేళ్లలో మరింత అభివృద్ధి: ఎంపీ సానా



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ సతీష్

సామర్లకోట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రానున్న నాలుగేళ్లలో జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తామని ఎంపీ సానా సతీష్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదికాలం పూర్తయిన సందర్భంగా సామర్లకోట మండలంలోని కొప్పవరంలో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, టీడీపీ కాకినాడ రూరల్ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి(సత్తిబాబు) పాల్గొన్నారు.

7న కాకినాడలో ప్రత్యేక యోగా కార్యక్రమం

కలెక్టరేట్ (కాకినాడ), జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ సెంటర్ నుంచి మెయిన్‌రోడ్డులోని టైటాన్ షోరూం వరకు ఈ నెల 7న 5వేలమంది ఉపాధ్యాయులతో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి 8 గంటల నుంచి శనివారం ఉదయం 10 గంటల వరకు మెయిన్‌రోడ్డులో ట్రాఫిక్ నిలుపుదల చేస్తామని కలెక్టర్ షాన్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సూర్యకళామందిరంలో 200 మందితో, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో 300 మందితో యోగాంధ్ర నిర్వహిస్తామని చెప్పారు.

రేపటి నుంచి ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలు

- ఈనెల 30 వరకూ నిర్వహణ
- జిల్లాలో హాజరుకానున్న 41,017 మంది అభ్యర్థులు
- ఆరు పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ఉదయం 9.30 నుంచి 12గంటల వరకూ, మధ్యాహ్నం 2.30 నుంచి 5గంటల వరకూ నిర్వహణ

కాకినాడ రూరల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఏపీ మెగా డీఎస్సీ-2025 పరీక్షలను శుక్రవారం నుంచి ఈనెల 30 వరకూ ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నట్లు డీఈవో పి.రమేష్ తెలిపారు. ఆరు పరీక్షాకేంద్రాల్లో ఈనెల 6నుంచి ప్రారంభమయ్యే ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 41,017 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకూ, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకూ, రెండు సెషన్లలో జరుగుతాయని తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏడుగురు విద్యాశాఖ అధికారులను, విభాగాల అధికారులుగా నియమించామని, 2 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించామన్నారు. ఆయా కేంద్రాల్లో దివ్యాంగులకు సంబంధించి 87మంది స్క్రైబ్‌లను నియమించినట్లు తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు లేటెస్ట్ ఫొటో, గుర్తింపుకార్డుతో తప్పనిసరిగా హాజరుకావాలని పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. పరీక్షా కేంద్రాల సమాచారం కోసం 9492515116, 7799698462, 7989750963 నెంబర్లలో సంప్రదించాలని డీఈవో సూచించారు.

- జిల్లాలో 6 పరీక్షాకేంద్రాలు

కాకినాడ పరిధిలో కాకినాడ అచ్చుతాపురం రైల్వేగేటు సమీపంలోని ఐయాన్ డిజిటల్ జోన్, కాకినాడ రూరల్ మండలం రాయుడుపాలెంలోని సాఫ్ట్ టెక్నాలజీస్. పెద్దాపురం పరిధిలోని సూరంపాలెంలోగల ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల, ఆదిత్య ఇంజనీరింగ్, ఆదిత్యా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలల్లో మొత్తం కాకినాడజిల్లాలో 6 పరీక్షాకేంద్రాలు ఏర్పాటుచేశారు.

ఆంధ్రజ్యోతి
విలేకరులు కావలెను
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మండలాల వారీగా రిపోర్టర్ల ఖాళీలు :
1. అమలాపురం అర్బన్ 2. రామచంద్రపురం 3. మండపేట రూరల్ 4.కాజులూరు 5. పెదపూడి 6.కాకినాడ జగన్నాథపురం 7. కాకినాడ కల్చరల్ 8.రాజమహేంద్రవరం కలెక్టరేట్ 9.రాజమహేంద్రవరం లీగల్ అండ్ క్రైం 10. మధురపూడి ఎయిర్‌పోర్టు 11. ఏజెన్సీ గంగవరం 12. డొంకరాయి
ప్రాంతాల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
అభ్యర్థులు ఇంటర్ / డిగ్రీ చదివి వుండాలి. తెలుగు భాషలో చక్కని పరిజ్ఞానం, సంఘటనలను వార్తగా మలచగలిగే నైపుణ్యం వుండాలి.
పైన పేర్కొన్న అర్హతలున్న అభ్యర్థులు..
తేది 6-6-2025 (శుక్రవారం)
ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూకు హాజరుకావలెను.
అడ్రస్: ఆంధ్రజ్యోతి కార్యాలయం
దివాన్‌చెర్వు, వెలుగుబంద రోడ్, పాలచర్ల పంచాయతీ
ఫోన్ : 99854 11242



బాల తిరుపతి.. వెళ్లొద్దాం

- కోరిన కోర్కెలు తీర్చే శ్రీనివాసుడు
- నేటి నుంచి అప్పనపల్లి బాలబాలాజీ కల్యాణోత్సవాలు
- సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం


అప్పనపల్లి బాలబాలాజీస్వామివారు

(మామిడికుదురు-ఆంధ్రజ్యోతి)

వైనతేయ నదీ తీరంలోని అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానం బాలతిరుపతిగా వర్ధిల్లుతోంది. ఇక్కడ ఏడు ప్రదక్షిణలు చేసి ఏడు టెంకాయలు సమర్పిస్తే స్వామివారు కోరిన కోర్కెలను తీరుస్తారని భక్తుల విశ్వాసం. ఈనెల 5వతేదీ గురువారంనుంచి అప్పనపల్లి బాలబాలాజీ కల్యాణోత్సవాలు జరగనున్నాయి. ఈసందర్భంగా ప్రత్యేక కథనం..

ఆలయ చరిత

అప్పనపల్లి బాలబాలాజీ ఆలయాన్ని చూసేందుకు రెండు కళ్లూ చాలవన్నట్టుగా అద్భుతమైన శిల్ప సౌందర్యంతో సర్వాంగసుందరంగా నిర్మించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని మామిడికుదురు మండలం అప్పనపల్లిలో ఈ ఆలయం ఉంది. ఇక్కడ పుట్టలో ఉన్న శ్రీకృష్ణుడికి పాలు ఇస్తున్న గోమాతను తదేకంగా చూస్తున్న యాదవుడి చిత్రంతోపాటు అర్జునుడికి గీతోపదేశం చేస్తున్న చిత్రం ఆకట్టుకుంటున్నాయి. 1962లో గ్రామానికి చెందిన మొల్లేటి రామస్వామి తన కొబ్బరి కొట్టులో కనిపించిన చిన్న విగ్రహాన్ని అమర్చగా ఆ కొబ్బరి కొట్టే ఆలయంగా మారింది. అక్కడకు వచ్చే భక్తుల సంఖ్య పెరగడంతో భక్తులు భోజనాలకోసం పడుతున్న ఇబ్బందులు చూసి రామస్వామి ఆలయ ప్రాంగణంలోనే అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటగా 1977లో నిత్యాన్నదానాన్ని దేవస్థానంలో మొదలుపెట్టారు. అప్పనపల్లి నిత్యాన్నదానమే ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు దేవాలయాల్లో అన్నదానానికి ఆదర్శంగా నిలిచింది. ఆనాటినుంచి ఇప్పటివరకు దేవస్థానంలో నిత్యాన్నదానం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఉదయం 9 నుంచి రాత్రి 11 గంటల వరకు అన్నదానంతో పాటు పిల్లలకు పాలు పంపిణీ చేస్తారు.

దేవస్థానంలో జరిగే ఉత్సవాలు..

ప్రతిఏటా బహుళ పంచమి నుంచి సప్తమి వరకు పవిత్రోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి రోజున స్వామివారి దివ్యకల్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. విజయదశమి రోజున పద్మావతి అమ్మవారికి లక్ష కుంకుమార్చన, కార్తీక శుద్ధ ఏకాదశి రోజున స్వామివారికి లక్ష తులసి పూజ, ధనుర్మాస దీక్షలు నిర్వహిస్తారు. బహుళ చవితి రోజున గోదాదేవి కల్యాణం జరుగుతుంది. ఆలయంలో నిత్య కల్యాణం, లక్ష్మీనారాయణ హోమం, సుప్రభాత సేవ, తొలిహారతి, వేద పారాయణలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు.

రేపు రాత్రి 9.15 గంటలకు కల్యాణం

అప్పనపల్లి బాలబాలాజీ స్వామివారి తిరు కల్యాణోత్సవాలు గురువారం ప్రారంభంకానున్నాయి. వీటిని ఘనంగా నిర్వహించడానికి ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణ రాజు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని వివిధ రకాల విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. గురువారం ఉదయం 6గంటలకు విశ్వక్సేనారాధనతో కల్యాణోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. స్వామివారు, ఉభయ దేవేరులను వధూవరులుగా తీర్చిదిద్ది ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి శుక్రవారం రాత్రి 9.15గంటలకు కల్యాణం జరుగుతుంది. ప్రతిరోజూ స్వామివారికి సుప్రభాతసేవ, సహస్రనామార్చనలు, వివిధ రకాల పూజలు జరుపుతారు. 7వతేదీ సాయంత్రం 4గంటలకు పండిత సత్కారం, 8వతేదీ ఉదయం పది గంటలకు స్వామివారికి వైనతేయనదిలో చక్రస్నానం, 9వతేదీ ఉదయం 9 గంటలకు చోరసంవాదం, సాయంత్రం రాత్రి గంటలకు ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగంతో కల్యాణోత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాలు జరిగే ఐదురోజులూ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.


కల్యాణోత్సవాల సందర్భంగా ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లు



చింతచిగురు కిలో రూ.600

- పట్టణాల్లో భారీగా డిమాండ్

(ఆత్రేయపురం-ఆంధ్రజ్యోతి):

కోనసీమలోని పల్లెల్లో ఎక్కడపడితే అక్కడ ఉండే చింత చెట్ల నుంచి లభించే చింతచిగురుకు ఎంతో డిమాండ్ ఉంది. ప్రస్తుత వేసవి సీజన్‌లో చింతచిగురు పల్లెల్లో పుష్కలంగా లభిస్తోంది. చెట్టు ఎక్కి చిగురు కోసి పట్టణ, పల్లె ప్రాంతాల్లో అమ్మకాలు సాగిస్తున్నారు. గృహిణులు చింతకూరను ఏడాదిపాటు ఉండేలా ఉప్పు కలిపి బిళ్లలు చేసి ఎండపెట్టి డబ్బాల్లో వేసుకుని ఏడాదిపాటు కూరలో ఉపయోగిస్తారు. చింతకూరతో చేసిన కూరలు భలే రుచిగా ఉంటాయి. చిగురులో విటమిన్-సి పోషకాలు అధికంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంపొందించి వ్యాధులను నయం చేస్తుంది. జీర్ణవ్యవస్థ మెరుగుపరచడంతో పాటు మలబద్ధకం తగ్గించి ఆకలి పెరగడానికి దోహదం చేస్తుంది. చింతచిగురులో పోషకాలు ఉండడంతో రోగగ్రస్థులు అమితంగా ఇష్టపడతారు. దానికి ఉన్న డిమాండ్ రీత్యా కిలో రూ.600కి అమ్ముతున్నారు. ఈ సీజన్లో పప్పులో చింతచిగురు వేసి నెయ్యి వేసుకుని శాఖాహారులు ఎంతో ఇష్టంగా భుజిస్తారు. చింతచిగురు పచ్చిరొయ్య, చింతచిగురు మటన్, చింతచిగురు ఎండురొయ్య వంటి రకరకాల వంటకాలు మాంసాహారప్రియులు వండిస్తూ బంధుమిత్రులకు పంపించి రుచి చూపిస్తారు. చింతచిగురుతో నాన్‌వెజ్ వంటకాలు తిని తీరాల్సిందే. ఈ సీజన్‌లో ఎక్కడైనా కనిపిస్తే చింతచిగురు వదలద్దండోయ్.

పెత్తనం అంతే... పోనివ్వమంతే

- ప్రభుత్వం మారి ఏడాదైనా కీలక పోస్టుల్లో వైసీపీ సానుకూల అధికారులదే పెత్తనం
- ఐదున్నరేళ్ల నుంచీ ఉమ్మడి, కాకినాడ జిల్లా డ్వామా పీడీగా చక్రం తిప్పుతున్న వెంకటలక్ష్మి
- ఐదేళ్లు వంగాగీత పీఏగా పనిచేసిన రామ్మోహన్ కాకినాడ కలెక్టరేట్ ఏవోగా అక్రమాలు

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

కాకినాడ జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)పీడీగా ప్రస్తుతం వెంకటలక్ష్మి కొనసాగుతున్నారు. ఆమె 2020లో ఉమ్మడి జిల్లా డ్వామా పీడీగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచీ తన పలుకుబడి ఉపయోగిస్తూ బదిలీ లేకుండా ఇక్కడే కొనసాగుతున్నారు. ప్రస్తుతం బదిలీల ప్రక్రియ నడుస్తుండడంతో బదిలీ ఆపించుకుని ఇక్కడే ఉండేలా పావులు కదుపుతున్నారు. వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వంలో ఈమె అడ్డగోలుగా వ్యవహరించారు. పేదల ఇళ్లస్థలాల సేకరణ తర్వాత వాటిని చదును చేసే బాధ్యత డ్వామా పర్యవేక్షించింది. బిల్లుల చెల్లింపు అంతా ఈమె పర్యవేక్షణలోనే కొనసాగింది. ఈక్రమంలో ఎక్కడికక్కడ ఉమ్మడి జిల్లాలో వందలాది లేఅవుట్ల చదునులో భారీగా అక్రమాలు జరిగాయి. ఈ పనులు చేసిన వైసీపీ ఎమ్మెల్యేలు, వారి అనుచరులు చదును పనులు నాసిరకంగా చేశారు. అయినా ఈమె కిమ్మనలేదు. ఎంచక్కా తన పర్సంటేజీతో బిల్లులు మంజూరు చేసేశారు. ప్రధానంగా కాకినాడ జిల్లాలో ఉప్పాడ కొత్తపల్లి మండలం కొమరగిరిలో అప్పటి సీఎం జగన్ 850ఎకరాల లేఅవుట్‌కు శంకుస్థాపన చేశారు. సీఎం డ్రీం ప్రాజెక్టు పేరుతో ప్రభుత్వం ఇక్కడ ప్రత్యేక దృష్టిసారించింది. చదునుకు రూ.250 కోట్ల వరకు కేటాయించింది. ఈ క్రమంలో కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి కనుసన్నల్లో చదును జరిగింది. నిత్యం వందల టిప్పర్లలో రామేశంమెట్ట, పోలవరం కాలువల నుంచి అక్రమంగా మట్టి తరలించారు. గనుల శాఖకు సీనరేజీ చెల్లించకుండా డంప్ చేసేశారు. ఈ లేఅవుట్ చేయాల్సిన స్థాయిలో చదును చేయకుండానే చేసేసినట్లు సదరు పీడీ కోట్లలో బిల్లులు చెల్లించేశారు. ప్రభుత్వం మారిన తర్వాత కొమరగిరి లేఅవుట్ చదును అక్రమాలపై గతేడాది విజిలెన్స్ విచారణ మొదలుపెట్టింది. ఇందులో ద్వారంపూడికి సదరు పీడీ అడ్డగోలుగా బిల్లులు చెల్లించినట్లు విజిలెన్స్ నిర్ధారించింది. ఈమెపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అయినా ఇప్పటికీ ఈమెపై చర్యలు లేవు. అటు ఉమ్మడి జిల్లా పీడీగా చేసిన అక్రమాలపై ఇప్పటికీ విచారణ జరగలేదు. మరోపక్క ఉమ్మడి జిల్లా పీడీగా, ఆ తర్వాత జిల్లాల విభజనతో కాకినాడ జిల్లా పీడీగా మొత్తం ఐదున్నరేళ్ల నుంచీ ఈమె ఇక్కడే కొనసాగుతున్నారు. వివిధ విభాగాల ఉద్యోగుల బదిలీలు, ఇతర పోస్టింగ్‌ల్లో ఇప్పటికీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కడికక్కడ శాఖను సొంత కంపెనీలా మార్చేసుకుని అడ్డగోలుగా సంపాదించేశారు. ఇంత జరిగినా ఈమెపై ఇప్పటికీ చర్యలు లేవు. కనీసం బదిలీ కూడా లేదు. తాజా బదిలీల్లోను ఈమె ఇక్కడే కొనసాగేలా వైసీపీ నేతల ద్వారా రాయబేరాలు నడుపుతున్నారు.

ఈయన మరీ ముదురు..

కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి(ఏవో)గా రామ్మోహన్ కొనసాగుతున్నారు. ఈయన వైసీపీ అయిదేళ్ల పాలనలో ఇష్టానుసారంగా వ్యవహరించారు. డిప్యూటీ తహసీల్దార్ హోదాలో కాకినాడ ఎంపీ వంగా గీత వద్ద ప్రభుత్వ పీఏగా చేరారు. ఆ తర్వాత కొలువును అడ్డంపెట్టుకుని అధికారులపై తెగ పెత్తనం చేశారు. తనకు కావాల్సిన వారిని వివిధ పోస్టింగ్‌ల్లో బదిలీ చేయించుకుని ఆ ఐదేళ్లు చెలరేగిపోయారు. ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఎంపీ గీత రికమండేషన్‌తో కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల విభాగంలో పోస్టింగ్ వేయించుకున్నారు. ప్రభుత్వం మారడంతో సదరు రామ్మోహన్ అరాచకాలకు చెక్‌పడుతుందని భావించారు. తీరా గీత ఒత్తిడితో అధికారులు ఈయనకు ఏకంగా కలెక్టర్ కార్యాలయ ఏవోగా పోస్టింగ్ ఇచ్చారు. కలెక్టరేట్‌లో కలెక్టర్, డీఆర్వో తర్వాత ఏవో పోస్టు అత్యంత కీలకం. జిల్లాలో ప్రభుత్వానికి, పాలనకు సంబంధించి అనేక కీలక నిర్ణయాల ప్రతిపాదనలు, నిర్ణయాలు ఏవో చేతులు మీదుగా ముందుకు సాగుతాయి. ఇవన్నీ ఎప్పటికప్పుడు ఇప్పటికీ వైసీపీ నేతలకు సదరు రామ్మోహన్ ద్వారా ముందే చేరిపోతున్నాయి. వారికి కావాల్సిన ఉద్యోగులు, అధికారులకు నచ్చిన చోట పోస్టింగ్‌లు ఇప్పటికీ ఈయన ద్వారా జరుగుతున్నాయి. జిల్లాలో పలువురు ఉద్యోగులపై గతంలో పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణ చర్యల కేసులను ప్రస్తుత కలెక్టర్ షాన్‌మోహన్ మానవతా దృక్పథంతో రద్దు చేశారు. ఫైలు కలెక్టర్‌కు పంపే ముందే వారితో బేరాలు కుదుర్చుకుని లక్షల్లో సదరు ఏవో గుంజేశారు. వారసత్వం కింద చనిపోయిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు కొంతకాలంగా ఇస్తున్న ఉద్యోగాలకు వారినుంచీ పోస్టును బట్టి రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు పిండేశారు. కలెక్టరేట్, ఇతర తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రమోషన్ల తర్వాత ఉద్యోగుల పోస్టింగ్‌లకు సంబంధించి ఉన్నతాధికారులు సూచించిన జాబితాలను సదరు ఏవో పలుసార్లు లీక్ చేసి ఆ జాబితాలను తారుమారు చేసేశారు. దీనిపై ఉన్నతాధికారులు పలుసార్లు వార్నింగ్‌లు సైతం ఇచ్చిన పరిస్థితి. ప్రస్తుతం ఉద్యోగుల బదిలీల సీజన్ నడుస్తుండడం, కాకినాడ కలెక్టరేట్ అల్లూరి జిల్లాతో సహా ఉమ్మడి జిల్లాకు నోడల్ కార్యాలయం కావడంతో సదరు ఏవో అనేక మంది ఉద్యోగులకు ఫోన్లు చేసి మీకు ఇంకా ఏజెన్సీ సర్వీసు లేదని, అక్కడకు వెళ్లాల్సి ఉంటుందనే సాకుతో అమ్యామ్యాలు పిండేస్తున్నారు. కాగా తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల్లో తహసీల్దార్ క్యాడర్‌ఉన్న అధికారులు కలెక్టరేట్ ఏవోలుగా కొనసాగుతుండగా, కీలకమైన కాకినాడ జిల్లా కలెక్టరేట్ ఏవోగా ఉప తహసీల్దార్ స్థాయి ఉన్న రామ్మోహన్‌ను కొనసాగిస్తుండడం విశేషం.

విజిలెన్స్ కేసున్నా హవా..

రామ్మోహన్ గతంలో ఉమ్మడి జిల్లాలో కాకినాడ పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేశారు. అప్పట్లో ధాన్యం రవాణా కాంట్రాక్టర్‌కు అనుకూలంగా వ్యవహరించారు. దీనిపై 2014-2015లో విజిలెన్స్ విచారణ చేపట్టింది. ధాన్యం సేకరణ సమయంలో ట్రక్ షీట్లు సమర్పించకముందే జాయింట్ కలెక్టర్ ఆమోదం లేకుండా రూ.3.50కోట్లు కాంట్రాక్టర్‌కు అడ్వాన్సుగా 2015, జనవరి, ఫిబ్రవరిలో చెల్లించినట్లు విజిలెన్స్ గుర్తించింది. ట్రక్ షీట్లలో సరుకు రవాణాయేతర వాహనాలు చూపితే అవి సరైనవో కావో చూడకుండా బిల్లులు చెల్లించినట్లు విజిలెన్స్ నిర్ధారించింది. ఏమాత్రం ఆధారాలు లేకపోయినా డీటీ హోదాలో రామ్మోహన్‌పై నిధులు చెల్లించినట్లు విజిలెన్స్ తేల్చింది. దీనిపై అప్పటి వైసీపీ నేతల ద్వారా పైరవీలు నడిపించిన రామ్మోహన్ కేసు లేకుండా చేసుకున్నారు. గతేడాది అక్టోబరు 10న మళ్లీ అతడిపై విజిలెన్స్ కేసును రెవెన్యూశాఖ బయటకు తీసింది. ఈ అక్రమాలపై అతడి నుంచి వివరణ కోరుతూ జీవో జారీ చేసింది. ఇంత జరిగి విజిలెన్స్ కేసు ఉన్నా సరే సదరు రామ్మోహన్‌ను అధికారులు ఈ కేసును దాచిపెట్టి ఏవో పోస్టులో కొనసాగించడం విశేషం. ప్రస్తుతం విజిలెన్స్ కేసు ఇబ్బందికరంగా మారడంతో రామ్మోహన్ ఈ కేసు నుంచి బయటపడేందుకు చక్రం తిప్పుతున్నారు. గతంలో ఇక్కడి పనిచేసి ప్రస్తుతం అమరావతిలో రెవెన్యూశాఖ విజిలెన్స్ విభాగంలో పని చేస్తున్న కీలక అధికారి ద్వారా ఈకేసు నుంచి బయటపడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అటు ఏవో పోస్టును వదలకుండా పైరవీలు తీవ్రతరం చేశారు.

తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా డిప్యూటీ సీఎం పవన్

- నా జీతం-మీ జీవితం కోసం అంటూ 42మందికి రూ.2.1లక్షలు అందజేత


డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పంపిన నగదు సహాయాన్ని చిన్నారులకు అందజేస్తున్న జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు

పిఠాపురం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా నిలిచేందుకు తనకు పిఠాపురం శాసనసభ్యుడిగా, మంత్రిగా వచ్చే వేతనం, భత్యాలు వారికే వెచ్చిస్తానంటూ చేసిన ప్రకటనకు అనుగుణంగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో 42మందికి రూ.5వేల వంతున రూ.2.10లక్షలను పంపిణీ చేశారు. తొలినెల పవన్‌కల్యాణ్ స్వయంగా పిల్లలకు ఈ మొత్తాలను అందించారు. ఈ నెల జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, ఇతర నాయకులు బుధవారం వారి ఇంటింటికీ వెళ్లి రూ.5వేల వంతున అందజేశారు. నా జీతం-మీ జీవితం కోసమంటూ పవన్‌కల్యాణ్ నిస్వార్థంగా తనకు వచ్చే వేతనాన్ని పిల్లల భవిష్యత్తుకు వెచ్చిస్తున్నారని మర్రెడ్డి తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమేగాక తనను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు అనుక్షణం ప్రయత్నిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో సీహెచ్ఎస్‌కే దుర్గాదేవి, గోదావరి ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక


రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో మాధవి తదితరులు

అమలాపురం టౌన్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమలాపురం విద్యానిధి విద్యాసంస్థల ప్రాంగణంలో జిల్లాస్థాయి సీనియర్ ఓపెన్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఉదయం నుంచి క్రీడాకారుల మధ్య హోరాహోరీగా పోటీలు జరిగాయని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తాడి వెంకటసురేష్ తెలిపారు. ద్రాక్షారపు సాత్విక్ (ప్రథమ), తాడి వెంకటేష్ (ద్వితీయ), బండారు నానిబాబు (తృతీయ), పణిశెట్టి ధరణి (చతుర్థ) స్థానాల్లో నిలిచారు. ఈ నెల 6వ తేదీ నుంచి విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ ఓపెన్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలకు వీరిని ఎంపిక చేసినట్టు వెంకట సురేష్ తెలిపారు. విద్యార్థులకు విద్యానిధి ప్రిన్సిపాల్ టి.మాధవి షీల్డులు, సర్టిఫికెట్లు అందజేశారు.

10న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం

- ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ కేతన్ గార్గ్


టాటా ఇన్నోవేషన్ హబ్ సెంటర్‌ను పరిశీలించి సూచనలు చేస్తున్న కమిషనర్ కేతన్ గార్గ్

రాజమహేంద్రవరంసిటీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరులో ఆర్టీఐహెచ్ భవనం ఏర్పాటు చేస్తున్న రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఈనెల 10న ప్రారంభిస్తున్నట్లు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు. బుధవారం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు పనులు కమిషనర్ పరిశీలించారు. ఈసందర్భంగా పలుసూచనలు సంబంధిత అధికారులకు చేశారు. అనంతరం కమిషనర్ కేతన్ మాట్లాడుతూ గడువు తేదీ సమీపిస్తుండటంతో పనులు వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించామన్నారు. రూ.75లక్షల వ్యయంతో ఆర్టీఐహెచ్‌భవనాన్ని సిద్ధం చేస్తున్నామన్నారు. రాత్రి పగలు వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. స్కిల్‌డవలప్‌మెంట్, ఇన్నోవేషన్ స్టార్టప్స్, ఫెసిలిటీ కేంద్రంగా ఈ ఇన్నోవేషన్ హబ్ పనిచేస్తుందన్నారు. రతన్ టాటా స్ఫూర్తితో ప్రతి ఇంటి నుంచి ఒకరిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేసి తద్వారా ఆయా కుటుంబాలను బాగుచేయాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట కార్పొరేషన్ ఎస్ఈ ఎంసిహెచ్ కోటేశ్వరరావు, ఈఈ మదర్సా అలీ షేక్, జిల్లా గ్రామ పంచాయతీ ఆఫీసర్ వి.శాంతామణి, ఎంపీడీవో ఆంస్ట్రాంగ్, ఇతర అధికారులు ఉన్నారు.

9న చిరంజీవినీకుమారి సంస్మరణ సభ

కాకినాడ రూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడకు చెందిన ప్రముఖ విద్యావేత్త, ఐడియల్ విద్యా సంస్థల కరస్పాండెంట్, కార్యదర్శి డాక్టర్ పి.చిరంజీవినీకుమారి ఈనెల ఒకటో తేదీన కన్నుమూసిన సంగతి తెలిసిందే. కాకినాడ-సామర్లకోట రోడ్డులోని ఇంద్రపాలెం లాకులవద్ద గల ఐడియల్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 9న చిరంజీవినీకుమారి సంస్మరణ సభ నిర్వహించనున్నట్టు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు ముగ్గురు ఎంపిక


యోగా పోటీలకు ఎంపికైన వారిని అభినందిస్తున్న రాష్ట్రపతి అవార్డు గ్రహీత భైరవస్వామి

అమలాపురంటౌన్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అమలాపురంలోని శ్రీస్వామి వివేకానంద యోగాశ్రమంలో శిక్షణ పొందుతున్న ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు యోగా గురువు ఆకుల శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బండారు మేఘన, చామకూర వర్షిని, గుత్తుల ప్రవీణ్ జూనియర్ కేటగిరీలో ప్రతిభ చాటారు. వీరు ఈ నెల 12న ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులను రాష్ట్రపతి అవార్డు గ్రహీత, యోగా నేషనల్ జడ్జి మోటూరి భైరవస్వామి తదితరులు అభినందించారు.

కండిషనల్ అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా


కాకినాడ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

కలెక్టరేట్ (కాకినాడ), జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కండిషనల్ అపాయింట్‌మెంట్ ద్వారా నియమించిన 229 మంది అంగన్వాడీలను రెగ్యులర్ చేయాలని ఏపీ అంగన్ వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీరాణి, సీఐటీయూ జిల్లా కోశాధికారి మలకా రమణ మాట్లాడుతూ అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయడంలో జిల్లా అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించడంవల్లే 229 మంది అభద్రతాభావంలో ఉన్నారన్నారు. ఉద్యోగంలో చేరే సమయంలో కండిషనల్ అపాయింట్‌మెంట్ అని చెప్పకుండా పోస్టులు భర్తీ చేశారని విమర్శించారు. ఇప్పుడు రోస్టర్‌ను అనుసరించారని, 13ఏళ్లుగా పని చేస్తున్న వీరిని తొలగించడం తగదన్నారు. 2020లో అప్పటి మంత్రి తానేటి వనిత ఆదేశాల మేరకు కండిషనల్ అపాయింట్‌మెంట్‌లో ఉన్న వారిని కొనసాగించాలని సర్క్యులర్ ఇచ్చినప్పటికీ జిల్లా అధికారులు హైకోర్టుకు సమర్పించకుండా తప్పుదోవ పట్టించారన్నారు. అనంతరం కలెక్టర్ షాన్ మోహన్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, రాజేశ్వరి, ప్రసన్న, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు వాట్సాప్‌లో విద్యార్థుల ప్రచారం


పర్యావరణంపై ప్రచారం చేస్తూ విద్యార్థులు గీసిన చిత్రాలు

సీతానగరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి) పదో తరగతి చదువుతున్న విద్యార్థులు పర్యావరణంపై చిత్రలేఖనం ద్వారా బుధవారం ప్రచారంచేసి స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని బొబ్బిల్లంక హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు సూరంపూడి వైష్ణవి, తెల్లాం వీరవెంకట శ్రీదేవిలు పర్యావరణ పరిరక్షణ చిత్రాలు గీసి సోషల్ మీడియాద్వారా వాట్సాప్ గ్రూప్ ద్వారా అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. విద్యార్థులను హైస్కూల్ హెచ్ఎం కోలా సత్యనారాయణ విద్యార్థులను అభినందించారు.

కొడుకు ఊపిరి ఆపి.. చున్నీతో ఉరేసుకుని..

కాకినాడలో మహిళ బలవన్మరణం

కుటుంబ సమస్యలతో నిర్ణయం


రమ్యదీప్తి, సియాన్ ప్రశాంత్ మృతదేహాలు

కాకినాడ క్రైం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అభం, శుభం తెలియని నాలుగేళ్ల కొడుకు నోరు, ముక్కుకు పార్శిల్స్‌కు వేసే ప్లాస్టర్‌ను బిగించి ఊపి రాడకుండా చేసి చనిపోయిన తరువాత తల్లి కూడా ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన బుధవారం కాకినాడలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ఉండేశ్వ రపురానికి చెందిన రమ్యదీప్తి (30)కి కాకినాడ రేచర్లపేట దొర్ల వారి వీధికి చెందిన రాజాల శరత్‌బాబుతో 5ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి నాలుగేళ్ల కుమారుడు సియాన్ ప్రశాంత్ ఉన్నాడు. కాగా భార్య భర్తలిద్దరూ కొంతకాలం క్రితం ఉపాధి నిమిత్తం కొడుకుతో పాటు గల్ఫ్‌లోని అబుదబిలో ఉన్నారు. అయితే శరత్‌బాబుకు అక్కడ నుంచి వేరే చోటకు ట్రాన్స్‌ఫర్ అవ్వడంతో ఇక్కడ ఒంటరిగా ఉండడం ఎం దుకు ఇండియాకు వెళ్లిపోమ్మని భార్యకు చెప్పడంతో రమ్యదీప్తి కొడుకుని తీసుకుని 2 నెలల క్రితం ఇండియాకు వచ్చి సీతానగరంలోని అమ్మగారి ఇంటికి వెళ్లింది. అక్కడ నుంచి 10 రోజు ల క్రితం కాకినాడ రేచర్లపేటలో ని అత్తగారింటికి వచ్చింది. అయి తే ఎంఎస్సీ చదివిన రమ్యదీప్తిని అత్త శాంతి, ఆడపడుచు మెర్సీ కలసి ఇంత చదువుకుని ఖాళీగా ఏం చేస్తా వ్ గల్ఫ్ వెళ్లి సంపాదించు అంటూ ప్రతిరోజు మానసికంగా వేధిస్తుండడంతో తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైంది. మంగళవారం అర్ధరాత్రి దాటాక తలుపులు గడియ పెట్టుకుని కొడుకుకు ఊపిరాడ కుండా నోరు, ముక్కుకి ప్లాస్టర్ వేసి చనిపోయాడని నిర్ధారించుకున్నాక తాను కూడా ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని విగత జీవురాలైంది. ఉదయం 8 అయినా తలుపులు తీయకపోయేసరికి అత్త, ఆడపడుచుకు అనుమానం వచ్చి కిటికీ గుండా చూసేసరికి తల్లీకొడుకులు విగతజీవులు గా ఉండడాన్ని గమనించారు. అనంతరం స్థానికుల సాయంతో తలుపులు పగులగొట్టారు. విషయం తెలుసుకున్న మృతురాలి తల్లి గుడేటి అరు ణకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌చార్జ్ సిఐ కెవి సత్యనారాయణ సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని బాలుడి దుర్మరణం

● **మహిళకు తీవ్రగాయాలు**


తీవ్రంగా గాయపడిన శారదలీల


మరణించిన అఖిల్ (ఫైల్)

ప్రత్తిపాడు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జాతీయ రహదారిపై బుధవారం జరిగిన ప్రమాదంలో పదకొండేళ్ల బాలుడు దుర్మరణం చెందాడు. దీనికి సంబంధించి ప్రత్తిపాడు పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. తూర్పు గోదావరి జిల్లా కోరుకొండలో ఎస్.శారదలీల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. కాకినాడకు చెందిన అఖిల్ (11) వేసవి సెలవుల కారణంగా కొన్ని రోజులుగా మేనత్త శారదలీల ఇంటి వద్ద ఉంటున్నాడు. బుధవారం ప్రత్తిపాడులో తన పెద్ద నాన్న సంవత్సరీకంలో పాల్గొనేందుకు శారదలీల మేనల్లుడిని తీసుకుని ద్విచక్ర వాహనంపై బయల్దేరింది. వారు ప్రత్తిపాడు జాతీయ రహదారిపై పోలవరం కాలువ వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిద్దరినీ 108 అంబులెన్సులో ప్రత్తిపాడు ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం కాకినాడ తరలిస్తుండగా సామర్లకోట వచ్చేసరికి బాలుడి పరిస్థితి విషమించడంతో అక్కడి ప్రభుత్వాసుత్రికి తరలించారు. అక్కడి వైద్యులు బాలుడు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించడంతో పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రత్తిపాడు ఎస్‌ఐ ఎస్.లక్ష్మీకాంతం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తీవ్రంగా గాయపడిన శారదలీలను కాకినాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా అఖిల్ తండ్రి ఎస్‌టీజీ భాష్యం కాకినాడ ఆదిత్య కాలేజీలో లెక్చరర్‌గా, తల్లి నిహారిక ఓ ప్రైవేటు స్కూలులో ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. అఖిల్ మృతితో అతడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

ఆపేదే లేదు!

మన్యంలో ఆక్రమణల తొలగింపు ఆగదని టీడీపీ నేతలకు తేల్చిచెప్పిన అల్లూరి కలెక్టర్

రంపచోడవరం, జూన్ 4 (ఆంధ్రప్రదేశ్): మన్యంలో రహదార్ల వెంబడి ఉన్న ఆక్రమణల తొలగింపు ప్రక్రియను ఆపేదే లేదని అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తనను కలిసిన రంపచోడవరం నియోజకవర్గ దేశం నేతలకు తేల్చి చెప్పేశారు. ఇక్కడ జరుగుతున్న ఆక్రమణల తొలగింపుతో అనేక నిర్మాణాలను రెవెన్యూ అధికారులు నేలమట్టం చేసిన పర్యవసానాలపై ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ కొత్తపల్లి గీత ఎవరికి వారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వివరించిన నేపథ్యంలో కూల్చివేతల విషయంలో ఆచితూచి వ్యవహరించాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలనిచ్చిందన్న వదంతులు రావడంతో యోగా కార్యక్రమం కోసం రంపచోడవరం వచ్చిన కలెక్టర్ దినేష్‌ను ఎమ్మెల్యే శిరీషదేవి, మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వేర్వేరుగా కలిసి ఇక్కడి పరిస్థితులను వివరించారు. అనంతరం కలెక్టరు ఈ ఆక్రమణల తొలగింపుపై స్పందిస్తూ ఈ తొలగింపు ప్రక్రియ ఆపేది లేదని, ప్రజలు తమకు తాముగా వారి ఆక్రమణలను వారే తొలగించుకునే అవకాశాన్ని ఇస్తున్నామన్నారు. అయినప్పటికీ వారు తొలగించకుంటే మాత్రం తామే తొలగించేస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా రెవెన్యూ అధికారులు ఆయా ఆక్రమణలను ప్రజలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేకపోతే ప్రొక్లయిన్లతో తామే తొలగిస్తామంటూ టాం టాం వేశారు.

మహిళపై దాడి చేసిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు

అమలాపురం రూరల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు దాడి చేసిన ఘటనపై బాధిత మహిళ ఫిర్యాదు మేరకు వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు అమలాపురం తాలూకా ఎస్‌ఐ వై.శేఖర్‌బాబు బుధవారం తెలిపారు. కోనసీమ జిల్లా వన్నెచింతలపూడి జైభీమ్ నగర్‌కు చెందిన పచ్చిమాల అనంతలక్ష్మి(49) ఇంటి వాడకం నీరు ఎదురుగా ఉన్న తోటల్లోకి వెళ్లిందన్న నెపంపై తోట యజమాని జంపన వెంకటసుబ్బరాజు మంగళవారం ఆమెతో ఘర్షణకు దిగాడు. అంతేకాకుండా అసభ్యకరంగా ప్రవర్తిస్తూ కొబ్బరి మట్టతో ఆమెపై దాడి చేశాడు. దాంతో గాయపడ్డ ఆమెను అమలాపురం ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు విచారణ జరిపి అనంతలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటసుబ్బరాజుపై అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ పేర్కొన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనంతలక్ష్మి వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు పలువురు పరామర్శించారు.

పేలు మందు తాగిన వ్యక్తి మృతి

కరప, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం వేళంగికి చెందిన పెన్నాడ వీరబాబు (38) కాకినాడలోని ఒక ఫిషరీస్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈ నెల 1న మంచినీళ్లు అనుకుని పొరబాటున పేలు మందు మిశ్రమాన్ని తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు అతడిని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి, అక్కడి కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కరప ఎస్‌ఐ వివరించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. Cell: 9550648668

AJD:207841

4 Lines CLASSIFIED Rs.230/- Only

గోల్డ్ అంతా దోచేసి.. రోల్డుగోల్డ్ వదిలేసి..

● **వాకతిప్పలో చోరీ**

● **12 తులాల బంగారు ఆభరణాలు, రూ.1.20 లక్షల నగదు పట్టుకెళ్లిన దొంగలు**


దొంగలు వదిలేసిన రోల్డుగోల్డ్ ఆభరణాలు

కొత్తపల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం వాకతిప్పలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న కాలనీలో ఓ ఇంట్లో దొంగలు పడి 12 తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ.1.20లక్షల నగదును అపహరించుకునిపోయారు. కేవలం బంగారు వస్తువులనే తీసుకుని రోల్డుగోల్డ్ ఆభరణాలను దివాన్‌కాట్‌పై పెట్టేసి వెళ్లిపోయారు. వివరాల ప్రకారం.. కొత్తపల్లి మండలం పొన్నాడు శివారు శీలం వారిపాలెం ఎలిమెంట్రీ స్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పేరూరి శ్రీనివాసరావు వాకతిప్పలో నివాసం ఉంటున్నాడు. వేసవి సెలవులు కావడంతో ఈనెల 2న అన్నవరంలో ఉంటున్న బంధువుల వద్దకు వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు 3వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఇంటి వెనుక పిట్టగోడ నుంచి లోపలికి ప్రవేశించారు. ఇంటి రెండు గదుల్లో ఉన్న బీరువాలను మారుతాళాలతో తెరిచి లాకర్లో ఉన్న 12 తులాల బంగారు ఆభరణాలు, రూ.లక్ష నగదు, హాలులో బాక్స్‌లో వేసిన 10 రూపాయల కాయిన్లు రూ.20 వేలను అపహరించుకుని పోయారని శ్రీనివాసరావు కొత్తపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బుధవారం తెల్లవారుజాము సమయంలో తమ ఇంటి పరిసరాల్లో ఉండే ఒకరు ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని ఫోన్‌లో చెప్పడంతో సీసీటీవీని పరిశీలించేసరికి తమ ఇంటి గుమ్మం వద్ద సీసీ కెమెరా వేలాడుతూ కనిపించడంతో వెంటనే అన్నవరం నుంచి బయలుదేరి ఇంటికి చేరుకుని చూసేసరికి బీరువా తలుపులు తెరిచి ఉన్నాయని, బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు చోరీకి గురయ్యాయని శ్రీనివాసరావు పేర్కొన్నాడు. కేవలం బంగారు వస్తువులనే తీసుకుని రోల్డుగోల్డ్ ఆభరణాలను దివాన్‌కాట్‌పై పెట్టేసి పోయినట్టు గుర్తించారు. కొత్తపల్లి ఎస్‌ఐ జి.వెంకటేష్ చోరీ జరిగిన ఇంట్లో ఉన్న సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించారు. ఇద్దరు వ్యక్తులు ఇంటి వెనుక నుంచి లోపలికి వచ్చి సీసీ కెమెరాను పక్కకు తిప్పినట్టుగా ఉండటం రికార్డు అయ్యింది. ఇంటి లోపలకు వెళ్లినట్టు ఏ ఆధారాలు లేకుండా దొంగలు చాకచక్యంగా చోరీకి పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. కాకినాడ నుంచి వచ్చిన వేలిముద్రల నిపుణులు బీరువాలు, ఇంటి తలుపులపైన వేలిముద్రలను సేకరించారు. శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్‌ఐ వెంకటేష్ తెలిపారు.


సీసీటీవీ ఫుటేజిని పరిశీలిస్తున్న కొత్తపల్లి ఎస్‌ఐ వెంకటేష్

అత్తతో గొడవపడి కోడలు ఆత్మహత్య


సౌమ్య మృతదేహం

కరప/యానాం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అత్తతో గొడవపడి క్షణికావేశంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయిన వివాహిత యానాం- ఎదుర్లంక బ్రిడ్జి పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే.. కాకినాడ జిల్లా కరప మండలం కొంగోడు గ్రామానికి చెందిన ఆట్ల సౌమ్య(23)కు రెండేళ్ల క్రితం సుబ్బరాజుతో వివాహం కాగా వారికి ఒక పాప ఉంది. మంగళవారం అత్తతో సౌమ్య గొడవపడి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. కంగారుపడిన కుటుంబసభ్యులు అదేరోజు రాత్రి కరప పోలీసులకు ఫిర్యాదుచేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే బుధవారం యానాంలోని గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు అక్కడి పోలీసుల నుంచి కరప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందింది. దీనిపై మృతురాలి కుటుంబసభ్యులు, బంధువులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ అత్తింటి వేధింపుల కారణంగా సౌమ్య మృతిచెందిందని మృతదేహంతో కరప పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించారు. మృతురాలికి న్యాయం చేయాలని నిరసన చేపట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎస్‌ఐ తోట సునీత ఇరువర్గాలతో చర్చించారు. మృతురాలి బంధువులకు పాపను అప్పగించి, 5 కుంచాల పొలాన్ని రాసివ్వడానికి భర్త తరపు పెద్దలు ఒప్పుకోవడంతో వివాదం సద్దుమణిగింది.

కార్లు.. తప్పిన పెను ప్రమాదాలు!

▸ **చక్రద్వారబంధంలో విద్యుత్ స్తంభాలను ఢీకొన్న ఐదుగురు విద్యార్థులు**

▸ **స్వల్ప గాయాలతో సురక్షితం**

▸ **సఖినేటిపల్లిలంకలో కారుపై పడిన కొబ్బరిచెట్టు**

▸ **నలుగురికి తప్పిన ప్రాణగండం**


తూర్పుగోదావరి జిల్లా చక్రద్వారబంధంలో నుజ్జునుజ్జు అయిన కారు

రాజానగరం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం చక్రద్వారబంధంలో బుధవారం సాయంత్రం పెను ప్రమాదం తప్పింది. జాతీయ రహదారిని అనుకుని సమీపంలో ఓ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు బుధవారం ఫుల్‌గా మద్యం తాగి కారులో చక్రద్వారబంధం నుంచి కానవరం పోవు రోడ్డులో పందిగొయ్యి చెరువు సమీపంలో రోడ్డుపక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను ఢీకొన్నారు. దీంతో స్తంభాలు విరిగిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కారు నుజ్జునుజ్జు అయ్యింది. సమీపంలోని రైతులు భయాందోళనతో పరుగులు తీశారు. ఆ సమయంలో అటుగా ద్విచక్ర వాహనదారులు, రైతులు, పాడి గేదెలు లేకపోవడంతో సమీపంలోని రైతులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థులను రైతులు ప్రశ్నించగా గైట్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన వారమని బదులిచ్చారు. రైతులు ఇచ్చిన సమాచారం మేరకు విద్యుత్‌శాఖాధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే చర్యలు చేపట్టారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని రాజానగరం ఏఈ సుధాకర్ తెలిపారు. కాగా విద్యార్థుల ప్రవర్తనా తీరుపై ఆయా కళాశాలల యాజమాన్యాలు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

సఖినేటిపల్లిలంకలో..

అంతర్వేది, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లిలంక సుంకరేవులో శ్రీసత్యసాయి సేవాసమితి ట్రస్టు వద్ద సఖినేటిపల్లిలంక ప్రధాన రహదారిపై వెళ్తున్న కారుపై కొబ్బరిచెట్టు విరిగిపడింది. కారులో నలుగురు ప్రయాణిస్తుండగా కొబ్బరిచెట్టు విరిగి విద్యుత్ తీగలపై నుంచి కారు ముందు భాగంపై పడడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రతీ నెల శ్రీసత్యసాయి సేవాసమితి ట్రస్టు సభ్యులు సుంకరేవులో ఉన్న శ్రీసత్యసాయి సేవా మందిరానికి వచ్చి తాగునీటి సరఫరా, అన్నదానం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. ఈ సంఘటన వారిని ఒక్కసారిగా భయభ్రాంతులకు గురి చేసింది. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఎలక్ట్రిక్ అధికారులు విద్యుత్ వైర్లను మరమ్మతులు చేసి చెట్టు తొలగించారు.


కోనసీమ జిల్లా సఖినేటిపల్లిలంకలో కారుపై పడిన కొబ్బరిచెట్టు

గంగలకుర్రు అగ్రహారంలో చైన్‌స్నాచింగ్

మహిళ మెడలో బంగారు సూత్రాలతాడు లాక్కెళ్లిన దుండగులు


సూత్రాలతాడు పోగొట్టుకున్న మహిళ

అంబాజీపేట, జూన్ 4(ఆంధ్రజ్యోతి): దైవ దర్శనం చేసుకుని ఇంటికి వెళ్తున్న మహిళ మెడ లో మంగళసూత్రాలతో ఉన్న తాడును గుర్తుతెలియిన వ్యక్తులు మోటార్‌సైకిల్‌పై వచ్చి లాక్కుని వెళ్లిపోయారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారం గ్రామంలో మంగళవారం శ్రీరావులమ్మ తీర్థం జరిగింది. అంబాజీపేట మండలం ఇరుసుమండ గ్రామానికి చెందిన దొమ్మేటి గంగాభవాని గంగలకుర్రు అగ్రహారం బంధువుల ఇంటికి వచ్చింది. మంగళవారం రాత్రి అమ్మవారిని దర్శించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో హైస్కూల్ సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయ సమీపంలోకి వచ్చేసరికి చీకటి ప్రాంతంలో మోటార్‌సైకిల్ ఇద్దరు వ్యక్తులు వచ్చి మహిళ మెడలో ఉన్న సుమారు రూ.3 లక్షలు విలువైన 4 కాసుల బంగారు సూత్రాల తాడు దొంగలించుకుపోయారు. దీంతో ఆమె కేకలు వేయడంతో స్థానికులు దొంగలను వెంబడించిన్నప్పటికి మోటార్‌సైకిల్‌పై పారిపోయారు. విషయాన్ని పోలీసులకు వివరించడంతో ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి, ఎస్‌ఐ కె.చిరంజీవి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితురాలు గంగాభవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కుటుంబాన్ని భార్య పట్టించుకోవట్లేదని కొడుకు, కూతురితో భర్త ఆత్మహత్యాయత్నం

పురుగుల మందు తాగడంతో రాజోలు ప్రభుత్వాసుపత్రికి తరలింపు

మలికిపురం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం కేశనపల్లికి చెందిన ఒక కుటుంబం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కేశనపల్లికి చెందిన పలివెల నాగేశ్వరరావు (50) తన భార్య లక్ష్మిని ఐదేళ్ల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన కువైట్‌కు పంపాడు. నాగేశ్వరరావుకు పదో తరగతి చదివే కుమారుడు సుమన్, 8వ తరగతి చదివే కుమార్తె ప్రశాంతి ఉన్నారు. భార్య గల్ఫ్ దేశానికి వెళ్లడంతో తన పరిస్థితి మరింత మెరుగవుతుందని ఆశించారు. కూలి పనులు చేసుకునే నాగేశ్వరరావు తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వవచ్చని ఆశించాడు. కానీ కువైట్ వెళ్లిన లక్ష్మి తన కుటుంబాన్ని పట్టించుకోవడం మానేసింది. ఒకరోజు కాకపోతే మరోరోజు తమను పట్టించుకుంటుందనే ఆశతో ఆ కుటుంబమంతా ఎదురు చూసింది. ఐదేళ్లయినా లక్ష్మి భర్తను, పిల్లల్ని పట్టించుకోకుండా స్వదేశానికి తిరిగి రాకుండా వదిలివేయడంతో మనస్తాపం చెందిన నాగేశ్వరరావు బుధవారం ఉదయ ం పురుగలమందు తాగి తనతో పాటు కుమారుడు సుమన్ (15), కుమార్తె ప్రశాంతి (13)లకు కూడా పట్టించాడు. వీరంతా అపస్మారక స్థితికి వెళ్లడంతో ఇరుగుపొరుగు వారు పట్టించుకుని రాజోలు ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం తరలించారు. రాజోలు ప్రభుత్వాసుపత్రిలో వీరు ముగ్గురు చికిత్స పొందుతున్నారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా తమకు ఏ ఫిర్యాదు అందలేదని తెలిపారు.

రంపచోడవరంలో మహిళ ఆత్మహత్యాయత్నం

సకాలంలో స్పందించి కాపాడిన పోలీసులు


ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను భర్తకు అప్పగిస్తున్న పోలీసులు

రంపచోడవరం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరంలో ఓ మహిళ భూపతిపాలెం రిజర్వాయర్‌లో దూకి ఆత్మహత్యా చేసుకునే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకుని ఆమెను కాపాడిన ఘటన మంగళవారం రాత్రి జరిగింది. రంపచోడవరానికి చెందిన గుబ్బల చంద్రా వతి(40) తనకు కలిగిన ఇల్లు, ప్లాస్టిక్ సామాన్లు అమ్మే షాపును ఆక్రమణల తొలగింపులో భాగంగా కూల్చేయడంతో తీవ్ర నష్టానికి గురయ్యామన్న మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రంపచోడవరం శివారులో ఉన్న భూపతిపాలెం ప్రాజెక్టు వద్దకు మంగళవారం రాత్రి వెళ్లి అందులో దూకేందుకు సిద్ధమవుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకుని ఆమెను నిలువరించి ఆత్మహత్యకు పాల్పడకుండా అడ్డుకున్నారు. అనంతరం కౌన్సిలింగ్ ఇచ్చి భర్తకు అప్పగించారు.

చెరువులో పడి మేకల కాపరి మృతి


కుటుంబరావు మృతదేహం

నల్లజర్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా పోతవరం గ్రామానికి చెందిన మేకల కాపరి జువ్వాల కుటుంబరావు (55) బుధవారం పాత ఊరు చెరువులో పడి మృతిచెందాడు. స్థానికులు తెలిపి వివరాల ప్రకారం.. కుటుంబరావు చెరువు సమీపంలో మేకలను మేపుతుండగా ఫిట్స్ రావడంతో అందులో పడిపోయాడు. ఎవరూ గమనించక పోవడంతో మృతిచెందాడు. సాయంత్రం చెరువు గట్టుపై నుంచి వస్తున్న రైతులకు మృతదేహం కనిపించడంతో గుర్తించి ఆయన కుటుంబ సభ్యులకు తెలియజే శారు. మృతు డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఘటనపై పోలీసు కేసు నమోదు కాలేదు.

రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీ.. యువకుడి మృతి


వీరబాబు (ఫైల్)

జగ్గంపేట రూరల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా జగ్గంపేట మండలంలోని వెంగయమ్మపురం గ్రామ శివారున జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. వెంగయమ్మపురానికి చెందిన వీరబాబు(32) మోటార్‌సైకిల్‌పై మల్లిసాల వెళ్లి తిరిగి వెంగయమ్మపురం వస్తున్నాడు. మార్గమధ్యలో జ్యూస్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చేసరికి రామవరం గ్రామానికి చెందిన మండపాక చిన్న మోటార్‌సైకిల్‌పై మల్లిసాల వైపు వెళ్తున్నాడు. జ్యూస్ ఫ్యాక్టరీవద్ద వీరు బైక్‌లు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. వీరబాబు తలకు బలమైన గాయం కాగా జగ్గంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రమాదంలో గాయపడిన మండపాక చిన్నాకు కాలు ఫ్రాక్చర్ కావడంతో వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్టు సమాచారం.

సినీ దర్శకుడు సుకుమార్ పరామర్శ


సత్యవతి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సుకుమార్ కుటుంబీకులు

ద్రాక్షారామ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మాతృవియోగంతో పొందిన పీఆర్ ప్రాజెక్టు డీఈఈ అన్యం రాంబాబును సినీ దర్శకుడు సుకుమార్ బుధవారం రాత్రి కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం వెలంపాలెంలో పరామర్శించారు. డీఈఈ మాతృమూర్తి సత్యవతి ఇటీవల వయోభారంతో మృతిచెందారు. దీంతో రాంబాబు స్నేహితుడైన సుకుమార్ తన భార్య తబిత, అక్క లక్ష్మీ, బావ బ్రహ్మాజీలతో కలసి వెలంపాలెం చేరుకున్నారు. రాంబాబును ఓదార్చారు. సత్యవతి చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. అదేవిధంగా రాంబాబును బుధవారం మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పిల్లి సూర్యప్రకాష్ పరామర్శించారు.

'లోవ'కు రూ.2 లక్షల విరాళం


దాతలకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

తుని రూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని మండలంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం లోవ దేవస్థానంలో ఆలయ పునఃనిర్మాణ పనులకు విజయవాడకు చెందిన గంధం రాజేష్‌కుమార్, కాసులదేవి దంపతులు రూ.2 లక్షల విరాళాన్ని ఆలయ కార్యాలయంలో అధికారులకు అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు, అమ్మవారి మహాప్రసాదం అందజేశారు.

రాజమండ్రి	: శ్యామల	నామవరం	: వి.యస్.మహల్
రాజమండ్రి	: ఊర్వశి	కడియం	: వెంకటసూర్య
రాజమండ్రి	: సూర్యప్యాలెస్	అన్నవరం	: NVR మల్టీప్లెక్స్
కాకినాడ	: ఆనంద్‌సినిమాస్	గొల్లప్రోలు	: శ్రీగోవిందమహల్
కాకినాడ	: దేవిసినిమాస్	కత్తిపూడి	: సత్యనారాయణ
కాకినాడ	: తిరుమల	అంగర	: వెంకటమాణిక్యాంబ
కాకినాడ	: PVR INOX	అనపర్తి	: సత్యగౌరి
అమలాపురం	: వి.యల్.రమ	ముమ్మిడివరం	: వెంకటేశ్వర
మండపేట	: రాజారత్నకాంప్లెక్స్	రంపచోడవరం	: లలిత
పిఠాపురం	: సత్య	రాజబొమ్మంగి	: వెంకటేశ్వర
పెద్దాపురం	: వీరభద్ర	డి.గన్నవరం	: బాలబాలాజీ
జగ్గంపేట	: నాగేశ్వర	బెండమూరులంక	: శ్రీవెంకటేశ్వర చిత్రాలయ
తాటిపాక	: శ్రీనివాస	రాయవరం	: రాయల్‌టాకీస్
కొత్తపేట	: సత్యచంద్ర	కాట్రేనికోన	: పరమేశ్వర
ఏలేశ్వరం	: జయశ్రీ		
గోకవరం	: శ్రీనివాస		
సామర్లకోట	: విఘ్నేశ్వర		
రావులపాలెం	: పద్మశ్రీ		
రామచంద్రపురం	: సూర్యకాంప్లెక్స్		
మలికిపురం	: పద్మజకాంప్లెక్స్		
ద్రాక్షారామం	: సూర్యసినీమ్యాక్స్		
యానం	: పద్మ పి.ప్యాలెస్		
లక్కవరం	: వేణుగోపాలకాంప్లెక్స్		
కిర్లంపూడి	: సూర్య రమ కాంప్లెక్స్		
ధవళేశ్వరం	: మురళీకృష్ణ		
రాజానగరం	: ఫార్చ్యూన్ 4 సినిమాస్		

నేడే విడుదల



APS RTC

టెండరు ప్రకటన

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలు) పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు, క్యాంటీన్, OPRS కొంటర్లు మొదలగు వ్యాపారములు చేసుకొనుటకు, టాయిలెట్స్/బస్‌షెల్టర్ నిర్మించుటకు, అనుభవం, ఆసక్తి కలిగిన సంస్థలు/ వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.05-06-2025 నుండి తేది.19-06-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గంటల నుండి సా॥5.00 గంటల వరకు మరియు తేది.20-06-2025న మ॥1.00 గం॥ల వరకు రాజమండ్రి డిపో నందు మాత్రమే అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.20-06-2025న మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, రాజమండ్రి నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం. S1/437(3)/2025-DPTO/EG, తేది:04-06-2025 — సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.

గొల్లప్రోలులో ముగిసిన ఏకాహం

గొల్లప్రోలు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలులోని కరణంగారి తోటలో కొలువైన కనకదుర్గమ్మ ఆలయ పునః ప్రతిష్ఠ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన ఏకాహం బుధవారం ముగిసింది. భక్త భజన సమాజాల సభ్యులు, మహిళలు 24గంటల పాటు నిరంతరాయంగా భజనలు చేసి, అమ్మవారి గీతాలు ఆలపించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


కాకినాడ రూరల్ గంగనాపల్లిలో ముగ్గుల పోటీ విజేతకు బహుమతి అందిస్తున్న జనసేన నేతలు


పిఠాపురంలో కేక్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ


కొత్తపల్లి మండలం కొమరగిరిలో కేక్ కట్ చేస్తున్న జన సైనికులు

సుపరిపాలనకు ఏడాది

జనసేన, టీడీపీ నేతల సంబరాలు

కాకినాడ రూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలో జనసేన ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. సుమారు 45 ప్రాంతాల్లో జరిగిన ముగ్గుల పోటీలను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. రాక్షస పాలన అంతమై కూటమి ప్రభుత్వ సుపరిపాలన మొదలై ఏడాది పూర్తయిన సందర్భంగా మహిళలు రంగురంగుల ముగ్గులు పెట్టి సంతోషం వ్యక్తం చేశారు. సాయంత్రం దీపావళి జరిపారు. గంగనాపల్లి, కొవ్వాడ, రమణయ్యపేట, తిమ్మాపురం, రేపూరు తదితర గ్రామాల్లో జరిగిన సంబరాల్లో జనసైనికులు శిరంగు శ్రీనివాసరావు, పాండ్రంకి రాజు, టి.అబ్బు, సతీష్, తాతాజీ, కిషోర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బొజ్జావారితోటలో జనసేన నేత కరణం సూరిబాబు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరిగాయి. రైతులు, సైనికులు, జనసేన పార్టీ, అందమైన రంగుల ముగ్గు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. రంగవల్లులు వేసిన మహిళలందరికీ చీరలు అందజేశారు. పీడ విరగడై ఏడాది సందర్భంగా రాత్రి భారీగా బాణసంచా కాల్చారు. దీపాలు వెలిగించారు. ఉప్పాడ సెంటర్లో జనసైనికులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. 14వ వార్డుతో పాటు వివిధ వార్డుల్లో రంగవల్లుల పోటీలు జరిగాయి.

ప్రజలకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆయన నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గొల్లప్రోలు రూరల్ (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు పట్టణం, మండలంలోని గ్రామాల్లో సుపరిపాలనకు ఏడాది, పీడ విరగడై ఏడాది సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించి రాత్రి దీపాలు వెలిగించారు. పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం సమీపంలో జనసేన నాయకుడు కడారి తమ్మయ్యనాయుడు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చారు. రామకోవెలలో పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు. కొత్తపేటలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అంజనేయస్వామి విగ్రహానికి జనసేన నేత మొగలి బాబ్జీ తదితరులు పాలాభిషేకం నిర్వహించారు.

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యమని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా పట్టణంలో సంబరాలు నిర్వహించారు. రంగవల్లులు తీర్చిదిద్దిన మహిళలకు ఆయన బహుమతులు అందజేశారు. కూటమి నేతలు రాజా సూరిబాబురాజు, తుమ్మల పద్మజ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి, వాకతిప్ప, కొమరగిరి గ్రామాల్లో జనసైనికులు సంబరాలు జరుపుకున్నారు. కొత్తపల్లిలో కొణమర్తి రాంబాబు, గవర రాంబాబు, సానా లోవరాజు, చింతలపూడి రమణ, గణేశుల వెంకన్న, తోట చిన్న, మోకా పెద్దకాపు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం బాణసంచా కాల్చి గ్రామస్తులకు, ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు.

కాకినాడ సిటీ (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా మెయిన్‌రోడ్డులోని గోల్డ్ మార్కెట్ ఏరియాలో టీడీపీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గ్రంధి బాబ్జీ, కాకినాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, టీడీపీ నాయకులు అమన్‌జైన్, అద్దేపల్లి గంగరాజు, దంగేటి సతీష్, బీఎస్ కృష్ణ, పి.సతీష్, సోమిశెట్టి కుమార్, వంకాయల కృష్ణ, పాలిక నాని, బూరయ్య, పి.రాణి తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు, విశ్వాసం ఉందని, ప్రజల ఆశలను తాకట్టు పెట్టిన వైసీపీ నేతలు నిరసనలు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వైసీపీ చేష్టలను ప్రజలు చులకనగా చూస్తున్నారన్నారు. గతేడాది ఇదే రోజున వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో వెన్నుపోటు పొడిచారన్నారు. అదే తీర్పును ఇప్పుడు వెన్నుపోటు దినం అంటూ వక్రీకరించడం ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానించడమేనన్నారు.


గొల్లప్రోలు రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న జనసేన నేత కడారి తమ్మయ్య నాయుడు, జనసైనికులు


పిఠాపురంలో మహిళ వేసిన ముగ్గును పరిశీలిస్తున్న జనసేన నాయకులు


కాకినాడలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు గ్రంధి బాబ్జీ, బచ్చు శేఖర్

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సామర్లకోట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని బ్రౌన్‌పేట నుంచి కోదండరామపురం వరకు విద్యుత్ స్తంభాలు, లైన్లు మార్పు చేయనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈపీడీసీఎల్ పెద్దాపురం ఈఈ ఏవీఎస్వీఎస్ ప్రభాకర్ తెలిపారు. ఉప్పువారి సత్రం ఫీడర్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పార్కు ఫీడర్, పిఠాపురం రోడ్డు, టిడ్కో అపార్ట్‌మెంట్స్ ఫీడర్, జల్లూరు వ్యవసాయ అవసర ఫీడర్, వ్యవసాయ క్షేత్రం, భీమేశ్వరాలయం ఫీడర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అన్న క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

కార్పొరేషన్ (కాకినాడ), జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కాకినాడ వివేకానంద పార్కు వద్ద గల అన్న క్యాంటీన్‌ను కమిషనరు భావన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ఆహార నాణ్యతపై అక్కడ వున్న వారిని ఆరా తీశారు. రూ.5కే నాణ్యమైన భోజనం అందుతోందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత పాటిస్తూ ఆహారం పంపిణీలో సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను కమిషనరు ఆదేశించారు. ఆమె వెంట ఎస్ఈ వెంకట్రావు, ఈఈ రాజు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్ నాయుడు, క్యాంటీన్ నిర్వాహకులు, నోడల్ ఆఫీసర్లు వున్నారు.


విద్యార్థికి అడ్మిషన్ పత్రం అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

ఐటీఐ అడ్మిషన్ల ప్రక్రియ పరిశీలన

కార్పొరేషన్ (కాకినాడ), జూన్ 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో 2025-26 సంవత్సరంలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కాకినాడ ప్రభుత్వ ఐటీఐలో నిర్వహిస్తున్న అడ్మిషన్ల ప్రక్రియను జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా బుధవారం పరిశీలించారు. రెండో రోజు 85 మంది హాజరు కాగా 68 మందికి కోరిన ట్రేడుల్లో సీట్లు కేటాయించినట్టు ప్రిన్సిపాల్, కాకినాడ జిల్లా కన్వీనర్ ఎం.వేణుగోపాలవర్మ తెలిపారు. అభ్యర్థులకు అడ్మిషన్ పత్రాలను జేసీ అందజేశారు.

నగరంలో పారిశుధ్యం మెరుగుకు కృషి

కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ సిటీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నగరంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం ఆయన సాంబమూర్తినగర్, రెవెన్యూ కాలనీల్లోని మేజర్ డ్రైన్లలో పూడికతీత పనులను పరిశీలించారు. టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ప్రధాన కార్యదర్శి తుమ్మల రమేష్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వొమ్మి బాలాజీ, డివిజన్ ఇన్‌చార్జి గాది శివ రామకృష్ణ, హెల్తాఫీసర్ పృధ్వీచరణ్, ఈఈ మచ్చారావు, డీఈ లక్ష్మీనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్ విద్యార్థినులకు ప్రతిభా అవార్డులు

కాకినాడ రూరల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కాకినాడ పీఆర్ ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు మూడు గ్రూపుల్లో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ అవార్డులు పొందారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.తిరుపతి తెలిపారు. ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన డి.సాయిలక్ష్మి రాష్ట్ర స్థాయిలో మొదటిస్థానంలో నిలిచిందన్నారు. ఎంఎల్‌టీ విభాగానికి చెందిన ఆర్.శిల్పిక, గార్మెంట్ టెక్నాలజీకి చెందిన షేక్ రుక్సానా ప్రతిభా అవార్డులు సాధించారు. వీరికి పతకం, రూ.20వేలు నగదు అందజేస్తారని తెలిపారు. విజేతలను డీఐఈవో ఐ.శారద, అధ్యాపకులు అభినందించారు.


జగన్నాథపురంలోని రేషన్ షాపులో పంచదార ప్యాకెట్‌ను పరిశీలిస్తున్న సుధీర్

కార్డుదారులకు ఇబ్బంది లేకుండా సరుకులు ఇవ్వాలి

రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్

కాకినాడ సిటీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ విధానాన్ని తిరిగి ప్రారంభించిందని, కార్డుదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ కోరారు. బుధవారం ఆయన జగన్నాథపురం చిన్న మసీదు వద్ద 51వ నెంబరు రేషన్ షాపులో సరుకులు, పరిమాణం, వేయింగ్ మిషన్ సీల్, సర్టిఫికెట్ పరిశీలించి పలు సూచనలు చేశారు. డీలర్ తూము గాంధీ మాట్లాడుతూ సర్వర్ సమస్య వల్ల ఎక్కువ సమయం జాప్యం జరిగి కార్డుదారులు ఇబ్బందిపడుతున్నారని, చాలా రేషన్ షాపులకు బియ్యం స్టాక్ పూర్తిగా రాలేదని తెలిపారు. కాకినాడ సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


10వ వార్డులో కుళాయిల ద్వారా సరఫరా అయిన కలుషిత తాగునీరు


ఈబీసీ కాలనీలో సరఫరా అయిన తాగునీరు ఇది

కుళాయిల ద్వారా కలుషిత జలాలు

ఈ నీరు తాగితే రోగాల బారిన పడటం గ్యారంటీ

నగర పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

గొల్లప్రోలు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడం కోసం లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్నా నగర పంచాయతీ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో కుళాయిల ద్వారా కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయి. గొల్లప్రోలులోని 10వ వార్డు, ఈబీసీ కాలనీ, కొత్తపేట తదితర ప్రాంతాల్లో మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో కుళాయిల ద్వారా సరఫరా అయిన నీరు పూర్తిగా రంగు మారి ఉంది. నీరు వాసన వస్తుండడంతో పాటు కలుషితమైనట్టు స్పష్టంగా తెలుస్తున్నా అదే నీటిని కుళాయిల ద్వారా సరఫరా చేయడం నగరపంచాయతీ అధికారుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోంది. రెండు రోజుల క్రితం దేవీనగరం, కరణంగారితోట ప్రాంతాల్లో ఇదే విధంగా కలుషితమైన నీరు సరఫరా అయ్యింది. ఏలేరు నీటిని ఫిల్టర్‌బెడ్‌ల ద్వారా శుద్ధిచేసి ప్రజలకు తాగునీరు అందించాల్సి ఉండగా అదే నీటిని శుభ్రపరచకుండా కుళాయిలకు వదులుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు కాదు కదా కనీసం వాడుకకు కూడా ఈ నీరు పనిచేయదంటున్నారు. ఈ నీరు తాగితే రోగాలు రావడం ఖాయమని పలువురు చెప్పారు.

ప్రతి రోజూ నీటిని పరీక్షించిన తర్వాతే కుళాయిల ద్వారా తాగునీరు అందించాల్సి ఉండగా వాటిని ఇంజనీరింగ్ అధికారులు పూర్తిగా విస్మరించారు. ప్రజలందరికి సురక్షితమైన తాగునీటిని ప్రతిరోజూ అందించాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా వాటిని నగర పంచాయతీ అధికారులు బేఖాతరు చేయడంపై విస్మయం వ్యక్తమవుతోంది. కలెక్టర్ స్పందించి గొల్లప్రోలులో తాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

'ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత'

కాకినాడ సిటీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జిల్లా అటవీ శాఖాధికారి డి.రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ, నేషనల్ గ్రీన్‌కోర్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 'పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర' అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. జిల్లాలోని 42 పాఠశాలలు, కళాశాలల నుంచి 263 మంది విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎఫ్‌వో రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు నాటి పెద్ద చెట్లుగా ఎదిగేలా సంరక్షించాలన్నారు. నేషనల్ గ్రీన్‌కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలల్లో మొక్కలు నాటుతామన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయాధికారి, కార్యదర్శి పాలంకి నాగరాజు, ఫారెస్ట్ రేంజర్ వరప్రసాద్, ఉప గ్రంథాలయాధికారి కె.కిషోర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ రక్షణతోనే మానవజాతి మనుగడ సాధ్యమన్నారు. ఏలేశ్వరం రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ కె.దుర్గారామప్రసాద్, కాకినాడ టెరిటోరియల్ రేంజ్ ఆఫీసర్ సి.శ్రీదీప్తి, యూఎన్‌డీపీ జిల్లా సమన్వయకర్త ఎల్.శ్రీహర్ష, గ్రంథాలయసిబ్బంది పాల్గొన్నారు.


చిత్రాలు వేసిన విద్యార్థులతో జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్రనాథ్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని

'మహిళలపై దాడులు అరికట్టడంలో పాలకులు విఫలం'

కాకినాడ సిటీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నాయని, మహిళలపై దాడులను అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గా భవానీ విమర్శించారు. బుధవారం పీఆర్ భవన్‌లో మహిళా సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశం ఎ.భవాని అధ్యక్షతన జరిగింది. తొలుత ఎన్ఎఫ్ఐడబ్ల్యు 71వ వార్షికోత్సవం సందర్భంగా దుర్గాభవాని పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళలు చైతన్యవంతులు అయినప్పుడే హక్కులు సాధించుకోగలరన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఎం.పద్మ, ప్రధాన కార్యదర్శిగా ఎ.భవాని, సహాయ ప్రధాన కార్యదర్శిగా కేత అరుణ, కోశాధికారిగా బంగారు దుర్గ, సహాయ కార్యదర్శులుగా రామలక్ష్మి, వరలక్ష్మి, సభ్యులుగా నలుగురు ఎన్నికయ్యారు.

గర్భిణులకు భోజనాలు

పెద్దాపురం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మాతృత్వం కార్యక్రమంలో భాగంగా నెలవారీ వైద్యం కోసం వచ్చిన 150 మంది గర్భిణిలకు 15 రకాల వంటకాలతో బుధవారం భోజనాలు పెట్టారు. కార్యక్రమంలో మన పెద్దాపురం గ్రూప్ అడ్మిన్ నరేష్ పెద్దిరెడ్డి, పెద్దాపురం ఆర్‌సీటీ యూత్ సభ్యులు, విరాట్ కోహ్లీ అభిమానులు పాల్గొన్నారు.

'ఫిట్‌నెస్ చలానా భారం తగ్గించాలి'

కలెక్టరేట్ (కాకినాడ), జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌పోర్ట్ వాహనాల ఫిట్‌నెస్ నిర్ధారణ సమయంలో చలానాల భారం తగ్గించాలని, ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ ప్యాసింజర్ ఆటో ఓనర్స్, డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు కలెక్టర్ షాన్‌మోహన్‌కు బుధవారం వినతి పత్రం ఇచ్చారు. సీఐటీయూ నగర సహ కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ ర్యాపిడో వాహనాలకు ఎటువంటి పసుపు నెంబరు బోర్డులూ ఉండట్లేదన్నారు. ప్రమాదాలు జరిగితే జవాబుదారీ ఉండదన్నారు. ఆటోడ్రైవర్ల జీవనం కష్టతరంగా మారిపోతోందన్నారు. డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ట్రాన్స్‌పోర్ట్ వాహనాల ఫిట్‌నెస్ నిర్ధారణ బ్రేక్ సమయంలో రూ.950 చలానా తీయాల్సి వస్తోందని, ఏ కారణంవల్ల అయినా ఫిట్‌నెస్ కాకపోతే ఆ రోజు చలానా రద్దు అవుతోందని, మరోసారి చలానా తీయిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో చలానాను వారం వరకు అనుమతించేవారని వివరించగా... దీని పై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఆటో యూనియన్ నాయకులు నురుకుర్తి ప్రకాశరావు, నక్కా కృష్ణ, కొండ్రు శ్రీనివాసరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ షాన్‌మోహన్‌కి వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ సహ కన్వీనర్ వీరబాబు

ఎండీఎం సిబ్బందికి వంటల తయారీపై శిక్షణ

సామర్లకోట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలుకు పనిచేస్తున్న కుక్ కం హెల్పర్లకు భోజనం తయారీపై శిక్షణ, పోటీలను సామర్లకోట జడ్పీ బాలికోన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఎంఈవో పట్టపగలు పుల్లయ్య ఆధ్వర్యంలో హెచ్ఎం విజయలక్ష్మి పర్యవేక్షణలో నాణ్యమైన పోషకాహారాన్ని త్వరితగతిన తయారు చేయడంలో మెళకువలను వివరించారు. కార్యక్రమంలో శ్యాంసుందర్, హనుమంతరావు, మీనామాధురి, సీఆర్పీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసీపీ నేతల వెన్నుపోటు దినం

కాకినాడ సిటీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిందేమీలేదని వైసీపీ నేతలు ఆరోపించారు. బుధవారం వారు నగరంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో ఎస్.మల్లిబాబుకు వినతిపత్రం సమర్పించారు. మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, కౌడా మాజీ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, నాయకులు సుంకర విద్యాసాగర్, బొర్రా రమణ, ఎన్వీ సాయిబాబా, ఎండీ అస్గర్ తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం (ఆంధ్రజ్యోతి): అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందంటూ వెన్నుపోటు దినం పేరుతో వైసీపీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఉప్పాడ సెంటరు నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి తహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కాకినాడ మాజీ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ వైసీపీ నేతలు, కార్యకర్తలు పట్టణంలో మోటారు సైకిళ్లపై ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో శ్రీరమణికి వినతిపత్రం అందజేశారు. దవులూరి సుబ్బారావు, అరెళ్ళ రాఘవరావు, విజ్జపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ ఫ్లెక్సీ చించివేతపై కేసు

రౌతులపూడి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్. పైడిపాల రామాలయం వద్ద గల టీడీపీ జెండా దిమ్మ కర్రను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి పీకి వేశారు. దీనిపై టీడీపీ నేత ఈగల సత్యనారాయణ పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఎవరు చేశారన్న దానిపై వివరాలు తేలాల్సి ఉంది.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

రాక్షస పాలనపై ప్రజల తిరుగుబాటు వేడుకలు



మోతుగూడెంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ వెంకటరమణ

మోతుగూడెం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రెండో సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంలో డొంకరాయిలో ఎంపీటీసీ కరకా వెంకటరమణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అన్నీ విధాలుగా నష్టపోయిందన్నారు. సంక్షేమం అనే ముసుగు వేసి రూ.లక్షల కోట్లు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీలాపు సత్యనారాయణ, గంగిరెడ్ల గురుమూర్తి, ఎంపీవీ సత్యనారాయణ, ప్రేమకిరణ్, యాకోబు, దేవి, శాంతి, పూర్ణ, రత్నంరాజు, నరసింహమూర్తి, ప్రభుదాసు, రాజు, మోహన్‌రావు, సహదేవ్, రమేష్, వేణు, కుమార్, రమణ కూటమి పార్టీల కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కూటమి పాలన భేష్

చింతూరు, (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం చింతూరు టీడీపీ కార్యాలయంలో కూటమి నాయకులు కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు డీవీఎస్ రమణారెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పట్టాలు ఎక్కిందన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు, సురేష్‌కుమర్ చౌదరి, ఆకోజు నూకాచారి, పొదిలి రామారావు, నర్సింహారావు, వాస శ్రీరామమూర్తి, జనసేన నాయకులు తీగల కవిత, తీగల రవి, కారం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో బంగారు భవిష్యత్తు

కూనవరం, (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని టీడీపీ నాయకులు అన్నారు. జగన్ పాలనకు విముక్తి కలిగించి, కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. జగన్‌పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పొడియం అప్పారావు బరపాటి ప్రకాష్ గడేసుల ప్రేమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన సమాజానికి యోగా అవసరం



యోగాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు

గంగవరం(రంపచోడవరం), జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ యోగా చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. ప్రతీ ఒక్కరూ రోజూ 40 నిమిషాలు యోగా చేస్తే ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. బుధవారం గంగవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 5,100 మంది గిరిజనులతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, డీఎఫ్‌వో రవీంద్ర ధామ, సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ జ్యోతి ప్రజ్వలన చేసి యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 200మంది మాస్టర్ యోగా ట్రైనర్ల ద్వారా 3000 మంది ట్రైనర్లకు యోగా శిక్షణ అందించామన్నారు. వారి ద్వారా ప్రతీ సచివాలయం పరిధిలో 50మందికి ప్రత్యేకంగా యోగా శిక్షణ ఇస్తున్నా మన్నారు. జూన్ 21న విశాఖలో ప్రధానమంత్రి సమక్షంలో నిర్వహించనున్న యోగా దినోత్సవానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలన్నారు. ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ యోగా ప్రాచీన భారతీయ సంపద అన్నారు. ఐటీడీఏ పీవో మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2014, జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేడ్కర్, డిప్యూటీ డైరెక్టర్ కె.రుక్మాంగదయ్య, ఏపీడీ డేగలయ్య, ఈఈ శ్రీనివాసరావు, తహశీల్దార్లు శ్రీనివాసరావు, పి.రామకృష్ణ, బాలాజీ, డిప్యూటీ తహశీల్దారు స్వామి, ఎంపీడీవోలు లక్ష్మణ్, ఎస్.శ్రీనివాస్‌దొర, విశ్వనాథ్, ఏటీడబ్ల్యూవోలు రామతులసి, కృష్ణమోహన్, సీడీపీవోలు సంధ్యారాణి, లక్ష్మి, లక్ష్మీప్రసన్న, ప్రధానోపాధ్యాయులు బీఎస్ కుమార్, కె.తిరుపతిరావు, భవాని, బి.కిషోర్, వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచ్ కలుము అక్కమ్మ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ శాఖల సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవాలు

ఎటపాక, జూన్ 4(ఆంధ్రజ్యోతి): పురుషోత్తపట్నం గ్రామంలోని గురువారం నుంచి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించనున్నారు. గ్రామంలోని రామాలయంలో శ్రీసీతారామచంద్ర స్వామి వారి జీవ శిలా ధ్వజ స్తంభం, బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు, మహాలక్ష్మి అమ్మ, గుట్ట ముసలమ్మ తల్లి, గ్రామదేవతల యంత్ర ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవం గురువారం నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 7నఉదయం8 గంటలకు విగ్రహాల ప్రతిష్ఠ, 8న ఉదయం అమ్మవారికి ఆడబిడ్డలు బోనాలు చెల్లించే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈవిగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమానికి అధికసంఖ్యలో భక్తులు తరలిరావాలని కమిటీ సభ్యులు అర్తిమాల చంద్రరావు, విజ్జగిరి రవితేజ, కుం దూరి రాంరెడ్డి, చేకూరి వెంకట రమేష్ కోరారు.

నిత్యావసరాలు అందజేత

రంపచోడవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఆక్రమణలు తొలగింపులో భాగంగా నిరాశ్రయులై జీవనోపాధిని కోల్పోయిన వార్ని రంపచోడవరం మాజీ సర్పంచ్ వై.నిరంజనీదేవి బుధవారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె వంద మందికి బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. వృద్ధ మహిళలకు చీరలు అందజేశారు. గతంలో 2023లో, ఇప్పుడు ఇళ్లు, షాపులు తొలగించడంతో చిరు వ్యాపారులు జీవనోపాధి కోల్పోయారన్నారు.

వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం పోటీలు

కూనవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కూనవరం గ్రంథాలయంలో స్వర్ణాంధ్ర 2047 అనే అంశంపై వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కూనవరం పంచాయతీ ఈవో సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.రమాదేవి లైబ్రేరియన్ గోవిందరాజు, నోముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది జగనే

● టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివ్య, పక్కన ఇతరులు

తునిరూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు విమర్శించారు. కూటమి ప్రభుత్వం కొలువు తీరి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించిన తుని ఎమ్మెల్యే యనమల దివ్య కూటమి నేతలతో కలిసి తునిలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు రూ. 14 లక్షల కోట్ల అప్పుగా తెచ్చి అభివృద్ధి, సంక్షేమపేరుతో ఆయన బినామీలు జేబులు నింపుకున్నారన్నారు. అప్పటి అప్పులు ఇప్పటి కూటమి ప్రభుత్వం వడ్డీలు కడుతూ వస్తుందన్నారు. జగన్ అవినీతి పత్రికల్లో పొంతన లేని అంకెలతో రాష్ట్రం అప్పుల ఊబిలోకి అంటూ తప్పుడు రాతలు రాస్తూ ప్రజలను తప్పుడు దోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. పోలవరం పనులతో పాటుగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరగడం జగన్‌కు మింగుడు పడటం లేదన్నారు. రాష్ట్రం ప్రగతి సాధిస్తే జగన్మోహన్ రెడ్డి నచ్చదని మాయ మాటలతో ప్రజలను మోసం చేసేందుకు మరో మారు సిద్ధమవుతున్న జగన్ కుట్రలను ప్రజలు, పార్టీ నాయకులు తిప్పి కొట్టాలన్నారు.

● రూ.260 కోట్లతో అభివృద్ధి పనులు: యనమల దివ్య

రూ.260 కోట్ల నిధులతో తుని నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరిచేసేందుకు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఏడాది కాలంలోనే చేపట్టామని ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య స్పష్టం చేశారు. తునిలో అవినీతి అక్రమాలు, హత్యారాజకీయాలు పోయాయని నేడు ప్రశాంత వాతావరణం ఉందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ప్రతి గడప తొక్కి ప్రతి ఒక్కరి కష్టసుఖాలు తెలుసుకున్నానని, ప్రతిఒక్కరి కష్టాన్ని తీర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వం కంటే రెట్టింపు పెన్షన్‌లు ఇచ్చే దిశగా చర్యలు చేపడుతున్నామని ముఖ్యంగా తుని, కోటనందూరులో రూ.10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కోటనందూరు, తుని, తొండంగి మండలాల్లో సాగు,తాగునీటి సమస్యలు పరిష్కరించామన్నారు. తుని మున్సిపల్ ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు, యనమల రాజేష్, గాలి రాజబాబు, సుర్లలోవరాజు, చింతమనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

బాపన్నదొర చెరువును పరిరక్షించండి

శంఖవరం, జూన్ 4 (ఆంధ్రజోతి): మండలంలో పలుప్రాంతాలకు సాగునీరు అందిస్తున్న బాపన్నదొర చెరువును పరిరక్షించాలని రైతులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం ఆమెకు స్థానిక రైతులు వినతిపత్రం అందించారు. స్లూయిస్ శిథిలావస్థకు చేరుకుందని దీంతో లోతట్టు ప్రాంతాలు ప్రమాదంలో పడ్డాయన్నారు. తగిన చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై సంబంధిత అధికారులకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో రైతులతో పాటు సీనియర్ టీడీపీ నేత పర్వత సురేష్, ఉప సర్పంచ్ చింతంనీడి కుమార్, బొర్రా వాసు, రౌతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లల గుర్తింపు సర్వే

జగ్గంపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట మండలం మామిడాడ, నరేంద్రపట్నం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి దివ్యాంగ పిల్లలను గుర్తించి వారికి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సర్వే జూన్ 9 వరకు మండంలోని అన్ని గ్రామాల్లో జరగనుంది. కార్యక్రమంలో భవిత స్కూల్ టీచర్ అప్పన పెదకాపు, మామిడాడ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ మేడిశెట్టి పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు సీమంతాలు



ప్రభుత్వాసుపత్రిలో సీమంతాలు చేస్తున్న దృశ్యం

ఏలేశ్వరం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వర్ధనీడి విజయలక్ష్మీ నేతృత్వంలో బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి స్వప్న పాల్గొని విజయలక్ష్మిని అభినందించారు. వైద్యులు శైలజ, వాణి వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు ఎమ్మెల్యే సత్యప్రభ ఆర్థిక సహాయం

రౌతులపూడి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త నడిపల్లి నూకరాజుకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆర్థిక సహాయం చేసారు. బుధవారం శృంగవరంలో గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగరాజును ఎమ్మెల్యే పరామర్శించారు. నాగరాజు ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సహాయం చేసారు. కార్యక్రమంలో టీడీపీ సినీయర్ నేత పర్వత సురేష్, మాజీ ఎంపీటీసీ ఇటంశేట్టి సూర్యభాస్కరరావు, దేవుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో జనసేన సంబరాలు



కేకులు కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

జగ్గంపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా పాత పోలీస్‌స్టేషన్ ఆవరణలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను నిర్వహించారు. దీనిలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కటౌట్‌లకు పాలాభిషేకం చేశారు. వాహనదారులు, ప్రజలకు స్వీట్లు పంచారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

రౌతులపూడి: మూలగపూడి టీడీపీ మండలాధ్యక్షుడు తమరాల సత్యనారాయణ నివాసం వద్ద కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. రౌతులపూడిలో మాజీ ఎంపీపీ ఇటంశెట్టి సూర్యభాస్కరరావు నివాసం వద్ద సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో గాడి రాంబాబు, లవుడు రాజుబాబు, తాళ్లపురెడ్డి నాయుడు, లవుడు వెంకటస్వామి, కైశర్ల సత్యనారాయణ, పైల దివాణం, ఇటంశెట్టి అశోక్, సుర్లజేమీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో విద్యుత్ సమస్యల వెల్లువ

● పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే దివ్య ఆదేశాలు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దివ్య

తొండంగి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తుని ఎమ్మెల్యే యనమల దివ్య బుధవారం కొత్త పెరుమాళ్లపురంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో విద్యుత్ సమస్యలు వెల్లువెత్తాయి. పరిసర గ్రామాల్లో లోఓల్టేజీ సమస్య అధికంగా ఉండడం వల్ల తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి విద్యుత్ పరికరాలకు నష్టం వాటిల్లుతోందని దీనిని సరిచేయాలని ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు. విద్యుత్ స్తంభాలు శిథిలస్థితికి చేరుకున్నాయని వాటిని తొలగించి కొత్తస్తంభాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరారు. దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ మరమ్మతులకు గురువ్వడం వల్ల విద్యుత్ సక్రమంగా సరఫరా కావడం లేదన్నారు. ప్రధానంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పరిసర గ్రామాల ప్రజలు కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే దివ్య తక్షణం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న శ్మశానవాటికలను అభివృద్ధి పరచాలని, నూతనంగా పింఛన్లు పంపిణీ చేయాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులను ఎమ్మెల్యే స్వీకరించి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో రాజేశ్వర్రావు, టీడీపీ సీనియర్ నేత యనమల రాజేష్, టీడీపీ జిల్లా మత్స్యకార అధ్యక్షుడు కోడ వెంకటరమణ, చొక్కా అప్పారావు, కాలిబోయిన చంద్రరావు, డిప్యుటీ తహశీల్దార్ వీరేంద్ర, ఆర్ఐ రాజారావు పాల్గొన్నారు.

క్రీడలతో ఆత్మవిశ్వాసం పెంపు: ఎమ్మెల్యే



విజేతలకు నగదు, షీల్డ్ అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ, తదితరులు

ఏలేశ్వరం, జూన్4 (ఆంధ్రజ్యోతి): క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బొదిరెడ్డి గోపి యువసేన నేతృత్వంలో నిర్వహించిన వరుపుల రాజా స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమస్థానంలో ఏలేశ్వరానికి చెందిన బ్యాడ్ బాయ్స్ టీమ్, ద్వితీయ స్థానంలో జగ్గంపేటకు చెందిన వారియర్స్ టీమ్‌లు నిలిచాయి. ఎమ్మెల్యే సత్యప్రభ మెదటి బహుమతి రూ.50 వేలు నగదు, షీల్డ్, రెండో బహుమతి రూ.30 వేలు నగదు, షీల్డ్ టీమ్ సభ్యులకు అందజేశారు. కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, పరవాడ రమేష్, గ్రౌండ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

కూటమి పాలనతో రాష్ట్రం సుభిక్షం

● ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



శంఖవరంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

శంఖవరం, జూన్4 (ఆంధ్రజోతి): రాష్ట్రంలో రాక్షస పాలన ముగిసి ఏడాది ముగిసిందని, కూటమి పాలనతో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా శంఖవరంలో పర్వత సురేష్ ఆధ్వర్యంలో కూటమి సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. రాక్షసపాలన ముగిసి ఏడాది గడిచిన సందర్భంగా ప్రజలు పండుగ చేసుకుంటుంటే వైసీపీ వెన్నుపోటు దినోత్సవం చేసుకోవడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతంనీడి కుమార్, బుర్రా వాసు పాల్గొన్నారు.

మామిడి రైతులను ఆదుకోవాలి



ఆందోళన చేస్తున్న రైతు కూలీ సంఘం నాయకులు

జగ్గంపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మామిడికాయల ధరల పతనంపై ప్రభుత్వం చర్యలు తీసుకుని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, దళారుల దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగ్గంపేట శివారు రంగవల్లి నగర్‌లో నిరసన ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు నాయకత్వం వహించారు. తక్షణం ప్రభుత్వం మామిడి పంటలపై కిట్టుబాటు ధరను నిర్ణయించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

'ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదు'



తునిలో ర్యాలీగా వస్తున్న మాజీ మంత్రి, వైసీపీ శ్రేణులు

తుని రూరల్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా ప్రజలకు చేసింది ఏమీ లేదని కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా విమర్శించారు. జూన్4న వెన్ను పోటు దినంగా ప్రకటించి ఆ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని వైసీపీ కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. వైసీపీ శ్రేణులతో తునిలో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

జగ్గంపేటలో వెన్నుపోటు దినం

జగ్గంపేట, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): వెన్నుపోటు దినం పేరిట బుధవారం వైసీపీ శ్రేణులు నిరసనలు తెలిపారు. జగ్గంపేట వైసీపీ ఇన్‌చార్జి తోట నరసింహం జగ్గంపేట శివారు కోనేటి వీధి వద్ద నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా చెవిలో పువ్వులు పెట్టుకుని బయలుదేరారు. రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీ తోట శ్రీరాంజీ, జగ్గంపేట మండలాధ్యక్షుడు రావుల గణేష్‌రాజా, టౌన్ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్, తోట బాబ్జి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు కరుటూరి వీర్రాజు, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు రఘురాం, గండేపల్లి మండలాధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి, చలగల దొరబాబు, గోకవరం మండలాధ్యక్షులు పాటి రాంబాబు, రామకుర్తి మూర్తి, గోకవరం ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: ప్రజలను మోసం చేసిన వెన్ను పోటు ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని ప్రత్తిపాడు వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ధ్వజమెత్తారు. వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి, సీపీసీ కమిటీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం నివాస గృహం వద్ద నుంచి కో ఆర్డినేటర్ గిరిబాబు ఆధ్వర్యంలో వందలాదిమంది కార్యకర్తలు నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి డిప్యూటీ తహశీల్దార్ కె. పుణ్యవతికి వినతిపత్రం అందజేశారు. కాకినాడ పార్లమెంట్ పరిశీలకుడు దాట్ల సూర్యనారాయణరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మి శివకుమారి, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం, రామిశెట్టి నాని, గొల్లపల్లి కాశీవిశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.



Anand CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos
DEVI CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos
KAKINADA
BOOK YOUR TICKETS on district (Paytm) APP
KARATE KID LEGENTDS TEL 11-45AM, 2-15PM, 6-45PM, 9-15PM
SUBHAM -TELUGU 11-40AM, 2-40PM, 6-40PM, 9-40PM
SHASTHIPOORTHI (TEL) 11-20AM, 2-45PM, 6-20PM, 9-45PM
THUG LIFE (TEL) 11-30AM, 02-30PM, 6-30PM, 9-30PM
THUG LIFE (TEL) 11-40AM, 2-40PM, 6-40PM, 9-40PM
BHAIRAVAM (TEL) 11-30AM, 2-30PM 6-30PM, 9-30PM
SUBHAM (TEL) 11-20AM, 2-20PM, 6-20PM, 9-20PM

'అక్రమ కట్టడాలు కూల్చివేయాలి'

రంపచోడవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో అక్రమ కట్టడాలు కూల్చివేయాల్సిందేనని దండ కారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ కేంద్ర కమిటీ సభ్యుడు వెదుళ్ల లచ్చిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర మార్క్ అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ఎమ్మెల్యేగా చెప్పుకునే మిరియాల శిరీషదేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయభాస్కర్‌లు మైనింగ్ డాన్ అనంతబాబుకు తేడాలేదన్నారు. ఎమ్మెల్యే ఆదివాసీ చట్టాలు, హక్కులు హరించే ప్రకటనలు చేస్తూ ఆదివాసీ ప్రజలను అబద్రతకు గురిచేస్తున్నారని, గిరిజనేతరుల పక్షాన మాట్లాడి ఆదివాసీ భూ చట్టాలను నిర్వీర్యం చేసేందుకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇటీవల అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే గిరిజనేతరులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, అందులో భాగంగానే అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారన్నారు.



వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఐటీడీఏ పీవో అపూర్వ భరత్

మలేరియా ప్రభావిత ప్రాంతాల పరిశీలన

మోతుగూడెం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మోతుగూడెం పరిధిలోని మలేరియా అధికంగా ఉన్న మల్లవరం, సుకుమామిడి (పీవీటీజీ) గ్రామాలను ఐటీడీఏ పీవో అపూర్వభరత్ డీఎంహెచ్‌వో పుల్లయ్యతో కలిసి పర్యటించారు. కేసులను పరిశీలించి పర్యవేక్షణ, చికిత్సపై ఆదేశాలు జారీ చేశారు. తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. తొలుత మోతుగూడెం పీహెచ్‌సీని పరిశీలించి వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకుని, సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మోతుగూడెం ప్రాథమిక ఆసుపత్రి వైద్యురాలు ప్రజ్ఞనఫియా, వైద్య సిబ్బంది, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి తరలింపుపై నిఘా

చింతూరు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గంజాయి తరలింపుపై చింతూరు పోలీసులు నిఘా పెంచారు. బుధవారం చింతూరు, ఎర్రంపేటలలో వాహనాలు తనిఖీలు చేశారు. లైసెన్స్ లేకుండా మైనర్లు వాహనాలు నడిపితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పి.రమేష్, ఏఎస్ఐ మల్లికార్జునరావు సిబ్బంది పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌లో ఆదివాసీ విద్యార్థి జైకిసాన్‌కు ర్యాంకు



రంపచోడవరం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): వై.రామవరం మండలం మారుమూల గ్రామం కోటకు చెందిన కింటుకూరి లక్ష్మణరావు కుమారుడు జైకిసాన్ ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్ 2025 పరీక్షా ఫలితాల్లో జాతీయ స్థాయిలో 125వ ర్యాంకు సాధించాడు. బుధవారం విద్యార్థి జైకిసాన్, తల్లిదండ్రులను ఎమ్మెల్యే శిరీష, విజయభాస్కర్ దంపతులు అభినందించారు. విద్యార్థి చదువు విషయంలో అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

వస్త్రాల వితరణ

చింతూరు, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): జేకే చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ జమాల్ ఖాన్ చింతూరు ఏరియా ఆసుపత్రికి బుధవారం 100 బెడ్ షీట్లు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్న జమాల్‌ఖాన్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి అభినందించారు. టీడీపీ నాయకులు ఎండీ జహంగీర్, సాల్మన్‌రాజు, జావీద్ పాల్గొన్నారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచి ఆఫీస్: 1వ ఫ్లోర్, సాయి కాంప్లెక్స్, వివేక్ జూనియర్ కాలేజీ ఎదురు, బాలాజీ రోడ్డు, తుని. సెల్: 9121068612
బంగారం వేలం ప్రకటన
ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24-06-2025 ఉ. గం. 10-30 ని.లకు మా బ్రాంచి ఆఫీస్ 48-8-23/1, లలితా ప్లాజా, 1వ ఫ్లోర్, బాయ్ లండన్ షాపు దగ్గర, ద్వారకానగర్, విశాఖపట్నం. ఏరియా మేనేజర్: నగేష్, సెల్: 8919239576, నందు 404.17 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు. అప్పులు తీసుకున్న వారందరికి మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచినవారు, తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంట తీసుకునిరావాలి. సెక్యూరిటి డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనలు కొరకు దయచేసి విజయవాడ లోని మా హెడ్ ఆఫీసులో సంప్రదించగలరు.
ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్
H.O: 100 అ. రోడ్డు, అజోనగర్, విజయవాడ-7. సెల్: 87124 44616